
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
మంగళవారం 8 జూలై 2025
సంపుటి :07 సంచిక : 42 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక



## ఓయూ క్యాంపస్‌లో 10న జాబ్ మేళా

హైదరాబాద్,జూలై7( వెలుతురు):
ఉస్మానియా యూనివర్సిటీ-లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనుంది. ఉస్మానియా యూనివర్సిటీ-



## మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

- రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు జూలై 07:
పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

### వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

### వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై 7( వెలుతురు):
ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు



కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే



తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి

## ఉమ్మడి జిల్లాలకుపార్టీ ఇన్‌చార్జీల నియామకం

- పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్,జూలై7( వెలుతురు):
సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ అద్భుత స్కీం

- ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే అవకాశం వచ్చింది
- తెలంగాణలో 832 స్కూళ్లు ఎంపికైనయ్
- ఒక్కో స్కూల్ కు రూ.కోటి నుండి రూ.2.25 కోట్లుదాకా కేంద్ర నిధులొస్తాయి
- మోదీ ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి తీవ్రంగా క్రుషి చేస్తోంది
- రాష్ట్రంలో మాత్రం కార్పొరేట్ స్కూళ్లకు అమ్ముడుపోయి ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- జగిత్యాల జిల్లా వెంకట్రావుపేట స్కూల్ ను సందర్శించిన కేంద్ర మంత్రి

జగిత్యాల జిల్లా వెలుతురు జూలై 07:
కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ చాలా అద్భుతమైన పథకమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ పథకం కింద ఎంపికైన ఒక్కో స్కూల్ కు రూ. 90 లక్షల నుండి రూ. 2. 25 కోట్ల దాకా కేంద్రం నిధులిస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంటే రాష్ట్ర పాలకుల్లో కొందరు మాత్రం కార్పొరేట్ సంస్థల పైసలకు అమ్ముడుపోయి వాళ్లకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. సోమవారం రోజున జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం రోజున కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం



## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంతం

- కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ
- క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ




న్యూఢిల్లీ,జూలై7( వెలుతురు):
ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు-

## దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

- పలువురు ఎంపిల సంతకాల సేకరణ
- దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకలు
- ప్రధాని శుభాకాంక్షలపై చైనా అభ్యంతరం

న్యూఢిల్లీ,జూలై7( వెలుతురు):
దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ,





# అబద్ధాలతో సిఎం కాలక్షేపం

- ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం,
- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పడూ చూడలే,
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూలై7( వెలుతురు):
సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను



చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని..

## వైసాపి తీరును ప్రజల్లో ఎండగట్టండి

- బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లను ప్రోత్సహిస్తోన్న జగన్
- రప్పా, రప్పా అంటే భయపడతామా?
- నెల్లూరులో కర్యాకర్తల భేటీలో లేకేశ్ వెల్లడి

నెల్లూరు,జూలై7( వెలుతురు):
వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ను జగన్ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి



## శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

- వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి
- గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి
- జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం
- మీడియాతో అచ్చన్నాయుడు ఆరోపణలు

న్యూఢిల్లీ,జూలై7( వెలుతురు):
గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం దిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ- అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి



## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

- పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని
- విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా ?



(మొదటి పేజీ తరువాయి..)

## ఓయూ క్యాంపస్‌లో 10న జాబ్ మేళా

ఆర్ట్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎం లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మెడ్ ప్లస్ ఫార్మసీలోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్‌లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతీ యువకులకు 18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు- యూనివర్సిటీ- ఎంఎ÷-లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ- చీఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. రూ.12వేల నుండి రూ.25 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాల కోసం మరిన్ని వివరాలకు సాయి శైలేష్, హెచ్ ఆర్ (ఫోన్ నెంబరు 9666662481) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ- ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా జూలై 10న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

## మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఉమ్మడి జిల్లాలకుపార్టీ ఇన్‌చార్జీల నియామకం

ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్, పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.


## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంతం

సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

## దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు- ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్టు- చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూఢిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.





## పీఎంశ్రీ అద్భుత స్కీం

కింద ఎంపికైన వేంకట్రావుపేట స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి కేంద్ర మంత్రి ప్రసంగించారు. ఏమన్నారంటే...
పీఎంశ్రీ పథకం కింద వెంకట్రావుపల్లె పాఠశాల ఎంపికైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చిన. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు మోదీ క్రుషి చేస్తున్నారు. యూపీఏ పాలనలో విద్యా రంగానికి బడ్జెట్ లో రూ.68 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలోనే 1.28 లక్షల కోట్లు కేటాయించింది. గత 11 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేసింది.
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు ఎంఈడీ, బీఈడీసహా టీచర్ కోర్సులన్నీ పాసైన వాళ్లే ఉంటారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో పనిచేసే టీచర్లు అట్లా కాదు. అర్హతలు లేనివాళ్లే ఎక్కువ ఉంటారు. దురద్రుష్టమేందంటే ప్రభుత్వ స్కూళ్లలో అటెండర్లు కూడా లేని దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యా వ్యవస్థను మార్చాలనే ఆలోచన లేదు.
పీఎం శ్రీ కింద ఎంపికైన ప్రాథమిక పాఠశాలకు రూ.90 నుండి 1 కోటి వరకు, సీనియర్ స్కూల్ కు 2 కోట్ల నుండి 2.25 కోట్ల రూపాయల వరకు నిధులిస్తున్నం. ఈ నిధులవల్ల స్కూల్ కు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించవచ్చు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా 14500 పాఠశాలలను పీఎంశ్రీ కింద చేర్చాలని నిర్ణయిస్తే, ఇప్పటి వరకు 13076 స్కూళ్లను ఎంపిక చేసినం. తెలంగాణలో 832 స్కూళ్లను పీఎంశ్రీ కింద ఎంపికై కేంద్ర నిధులు పొందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తిగా సహకరిస్తున్నాయి. దురద్రుష్టమేమిటంటే చాలా చోట్ల రాష్ట్ర పాలకులు కార్పొరేట్ సంస్థల పైసలకు అమ్ముడుపోయి వాళ్లకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు.
మోదీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యను అభ్యసించే వాళ్లతోపాటు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్ షిప్పులు ఇస్తూ ప్రోత్సహిస్తోంది. దీనిని వినియోగించుకుని దేశానికి సేవ చేయాలని, అంబేద్కర్, గాంధీ, సర్దార్ పటేల్, నరేంద్రమోదీ లా మారాలని కోరుతున్నా.
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కువ స్కూళ్లను పీఎం శ్రీ పథకం కింద చేర్చేందుకు యత్నించిన. అట్లాగే అతి త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు హుస్నాబాద్ నియోజకవర్గంలో నవోదయ, సైనిక స్కూళ్ల ఏర్పాటు చేయబోతున్నాం. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే టెన్త్ విద్యార్థి, విద్యార్థులకు 20 వేల స్కూళ్లను ఉచితంగా పంపిణీ చేయబోతున్నాం. సీఎస్సార్ ఫండ్స్ కింద ఈ సైకిళ్లను కొనుగోలు చేసినం. ఈనెల 9 నుండి సైకిళ్ల పంపిణీ ప్రారంభించి నెలరోజుల్లో పూర్తి చేస్తాం. అట్లాగే ఆ తరువాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ స్కూల్ కిట్ బ్యాగ్స్ అందజేస్తాం.

# అబద్దాలతో సిఎం కాలక్షేపం

అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్ధిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ? కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# వైసాపి తీరును ప్రజల్లో ఎండగట్టండి

గేటుకు తాళ్లు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త అని మంత్రి లోకేశ్ అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. అంజిరెడ్డి తాత, మంజులా రెడ్డి, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీలే తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. కార్యకర్తల పోరాటాన్ని విస్మరించకూడదన్నారు. తనను అనేక విధాలుగా అవమానించారని.. 164 సీట్లతో రికార్డ్ బ్రేక్ చేశామన్నారు. దేశ చరిత్రలో 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుందని... ఇందుకు కారణం కార్యకర్తలే అని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలిసిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకే సమావేశాలు ఏర్పాటు- చేయడం జరుగుతోందన్నారు. ఏదైనా నిర్ణయంలో సమస్యలు ఉంటే వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని కార్యకర్తలకు మంత్రి లోకేష్ తెలిపారు. 'నేడు పోలీసులు మనకు సెల్యూట్ చేస్తున్నారు. ఇదే పోలీసులు మనం ప్రతిపక్షంలో ఉండగా ఇబ్బందులకు గురిచేశారని' పేర్కొన్నారు. 'నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు ఫస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి' అని లోకేష్ పిలుపునిచ్చారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీ-న్లు, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అందజేస్తున్నట్లు- మంత్రి వెల్లడించారు. అలాగే డీఎస్సీ ద్వారా ఆగష్టు నాటికి ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ల్యాండ్ -టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిఫైనరీ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందిస్తున్నామని.. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. జగన్ రెడ్డి అహంకారం వల్లే 151 సీట్లు- 11 అయ్యాయన్నారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలని... బాధ్యతగా పనిచేయాలని.. మార్పు కోసం, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుంచుకోవాలని కార్యకర్తలకు మంత్రి లోకష్ దిశానిర్దేశర చేశారు. సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1,500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరితో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అంతు ముందు మంత్రులు లోకేశ్, ఫరూక్,ఆనం, నారాయణ తదితరులు రొట్టెల పండుగలో పాల్గొన్నారు.

## శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు- ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు.
ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

**న్యూఢిల్లీ,జూలై7( వెలుతురు):**
ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు- సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు- కూడా అంగీకరించినట్లు- సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు- సాగిన నరమేధంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

# అక్బరుద్దీన్ కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?



జగిత్యాల జిల్లా వెలుతురు జూలై 07: అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు... ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. “అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరు. కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరు? ఇదేం పద్ధతి..”అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కథనాలు రాసిందనే కారణంతో ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై ఆ పార్టీ నాయకులు దాడి చేసేందుకు సిద్ధమవడంపైనా కేంద్ర మంత్రి నిప్పులు చెరిగారు. మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. “రేవంత్ రెడ్డి మీకు పౌరుషం లేదా? మిమ్ముల్ని అకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా? అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా? కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేసి బొక్కలో వేయడం లేదు”అని నిలదీశారు. మహా టీవీపై దాడి చేసినప్పుడే కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు కదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు “మీకు దమ్ముంటే ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడులు చేసి చూడండి. మీరు దాడి చేసిన రెండే రెండు గంటల్లోనే మీ బీఆర్ఎస్ ఆఫీస్ ను, అందులోని టీవీ ఛానల్ సంగతి మా బీజేవైఎం నాయకులు చూస్తరు.” అని స్పష్టం చేశారు సోమవారం రోజున జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. ఏమన్నారంటే....

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట నుండి కాచారం వయా కల్వకోట, రంగాపూర్ గ్రామాల వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 47 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. ఈ రహదారిలోనే 1 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలో 1 కోటి 58 లక్షల రూపాయల జాతీయ ఉపాధి నిధులతో 9 అంతర్గత రోడ్లను నిర్మించినం.

వీటితోపాటు భీమారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద ఒక్క ఏడాదే(2024-25) 55 లక్షల రూపాయల సీసీ రోడ్లను నిర్మించినం. ఒక్క భీమారం మండలంలోనే మొత్తం 2 కోట్ల 29 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినం. వీటితోపాటు ఎంపీ లాడ్స్ కింద 36 లక్షల రూపాయల వ్యయంతో మేడిపల్లి, భీమారం మండలాల్లోని 11 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్లు వేసినం. నేను ఎంపీగా గెలిచినప్పటి నుండి 291 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించినం. కరీంనగర్ జగిత్యాల 2156 కోట్లతో పనులు ప్రారంభం. త్వరలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేయబోతున్నాం.

అట్లాగే %జ=×ఖీ% నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినం. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏటా సగటున 30 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తూ రోడ్లను నిర్మిస్తున్నం. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. ఇగ వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే మా ధ్యేయం. అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. అందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నా.

పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన కాలేజీ జోలికి పోబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూర?త్వం. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా? సంబంధిత అధికారి నిర్ణయమా? స్పష్టం చేయాలి. అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి? అట్లయితే మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న చిన్న ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల ఇండ్లను కూల్చేశారు కదా? వాళ్లు మనుషులు కాదా? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా? అక్బరుద్దీన్ కాలేజీ భవనంపై యాజమాన్యానికి నోటీసులెందుకు ఇవ్వలేదు. వెంటనే ఖాళీ చేయాలని నోటీసులిచ్చి విద్యా సంవత్సరం ముగిశాక కూల్చేస్తామంటే సరిపోయేది కదా? ఆ పని ఎందుకు చేయలేదు? ఒక్క అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉందా? పేదలకు విలువ లేదా? కానిస్టేబుళ్లపై దాడి చేసే ఒవైసీ మనుషులకు వాళ్లకు వత్తాసు పలుకుతారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారు. ఇదేం పద్ధతి? ఒవైసీ ఆస్తులకు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా? అరాచకాలు చేయవచ్చా? తక్షణమే సీఎం సమాధానమివ్వాలి.

మొన్న మహా టీవీ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులు ఆంధ్రజ్యోతిలో వాళ్లకు వ్యతిరేకంగా ఎడిటోరియల్ రాస్తే ఆ పేపర్, టీవీపై కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసుల నుండి సమాచారం వచ్చింది. ఇదేం పద్ధతి? మహా టీవీపై దాడి చేసినప్పుడు వాళ్లను అరెస్ట్ చేసి కఠినంగా వ్యవహరిస్తే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా? మీరు ఏబీఎన్ మీద దాడి చేసి చూపించండి. మా అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు యువ మోర్చా కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులకు చుక్కలు చూపిస్తారు. తెలంగాణలో ఇక బీఆర్ఎస్, కేటీఆర్ జాగీర్ కాదు. వాడు వీడు




అని మాట్లాడితే రోడ్ల మీద నీ కాన్వాయ్ కూడా తిరగదు. రాధాక్రిష్ణ అన్నట్లుగా ‘తెలంగాణకు ముందు మీ బతుకేంది? ఆనాడు రబ్బర్ చెప్పులు, ముడతల చెప్పులు వేసుకున్న బతుకు నీది. ఇయాళ వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి? తెలంగాణ ఉద్యమంలో మీరెన్నడైనా లాఠీదెబ్బలు తిన్నారా? జైలుకు వెళ్లారా? ఇయాళ వేల కోట్లు సంపాదించి దుబాయి, మస్కట్ లో వ్యాపారాలు చేస్తోంది నిజం కాదా? తెలంగాణకు ముందు ఫైనాన్స్ పైసలు కట్టలేకపోతే కేసీఆర్ కారును కూడా గుంజుకు పోయింది నిజం కాదా? నా కొడుకు కొత్త షర్ట్ వేసుకుంటే కేసీఆర్ కొడుకు ఇష్టమొచ్చినట్లు ట్రోలింగ్ చేశారు. నా కొడుకుతో కొట్లాడే స్థాయి కేటీఆర్ ది. నేను మొన్ననే చిన్న పాత ఇల్లు కట్టుకున్నా. నాకు వేల కోట్ల ఆస్తులున్నయని ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... ఎవరికి ఎన్ని ఆస్తులున్నాయో, ఎవరికి వేల కోట్ల బినామీ ఆస్తులున్నాయో తేల్చుకుందాం. దేవుడి వద్దకు వెళ్లి ప్రమాణం చేద్దాం.. దమ్ముంటే రావాలి.

ఆనాడు తెలంగాణ కోసం మాతోపాటు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మద్దతిస్తూ... కేసీఆర్ కుటుంబం ఎన్ని తప్పులు చేసినా ఆయనకు బాహాటంగా మద్దతిచ్చింది. ఆయనను హీరో చేసింది. ఇయాళ అదే పేపర్, టీవీ మీరు చేసిన తప్పులను ఎత్తి చూపితే మాత్రం తెలంగాణ వ్యతిరేక టీవీ, పత్రికని దాడులు చేయాలనుకుంటున్నారా? అసలు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నడు? దాడి చేస్తామని అన్న వెంటనే లోపలేసి బొక్కలే వేయకుండా మీనమేషాలు వేస్తోంది. టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో నన్ను, డ్రోన్ ఎగరేశారనే సాకుతో రేవంత్ రెడ్డి జైల్లో వేసి బెయిల్ రాకుండా చేసింది. మరి రేవంత్ కు ఆ పౌరుషం ఎటు పోయింది? వాళ్లను ఎందుకు జైల్లో వేస్తలేవు? వాళ్లతో ఎందుకు కుమ్మక్కైనట్లు? నేనడుగుతున్నా.. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంది నిజం కాదా? ఫోన్ ట్యాపింగ్ పేరుతో అందరి జీవితాలను నాశనం చేసింది వాస్తవం కాదా? ఈ ఫార్ములా కేసులో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? డ్రగ్స్ కేసులో, ఫాంహౌజ్ కేసులో, గొర్రెల స్కాం, విద్యుత్ కొనుగోళ్ల స్కాంలో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉన్నది నిజమా? కాదా? అయినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా చట్టం కేసీఆర్ చుట్టంగా మారింది. (ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేసిన 2 గంటల్లోపే టీ ఛానల్ పై దాడి తప్పదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఇప్పటికే బీజేవైఎం కార్యకర్తలను ఆదేశించారు. అంతే తప్ప మీ ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు తెలంగాణ ప్రజలు భయపడరు. అసలు ఇట్లాంటి వాటిని సమర్ధించే వాళ్లకు సిగ్గుండాలి. అట్లాంటోళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడటం వారి అసమర్ధతకు నిదర్శనం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, మీడియాకు బాసటగా నిలిచేందుకు బీజేపీ సిద్ధం. తెలంగాణలోని లక్షలాది మంది కార్యకర్తలు అండగా ఉంటారు.

## యువతని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

**- ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య యువకుడు**



**హైదరాబాద్,జూలై7**( వెలుతురు):

ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్నకోపంతో యువతని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు- ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపులా?

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శలు

**హైదరాబాద్,జూలై7**( వెలుతురు):

పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కళాశాల నిర్మించిన విషయం వాస్తవమేనని, అయితే అందులో పది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ప్రభుత్వం చెప్పడం విస్మయం కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది పేదలు, చెరువు శిఖం భూములను పేద, మధ్య తరగతి ప్రజలు సంపాదించిందంతా పోసి ఖరీదు చేస్తే, వారి ఇండ్లను ఎందుకు కూల్చి వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ మార్క్ పాలన అని ఆయన ప్రశ్నించారు. చెరువు భూమిలో భవనాన్ని నిర్మించినందున వేరే భవనానికి కళాశాలను మార్చుకోవాలని సూచన ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు అక్బరుద్దీన్ అక్రమ భవనాన్ని కూల్చేందుకు రంగంలోకి ఎందుకు దిగడం లేదని ఆయన నిలదీశారు. అందరికీ ఒకే న్యాయం



అందిస్తే అక్బరుద్దీన్‌కు చెందిన కళాశాల భవనాన్ని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, అనుచరులు దాదాగిరి చేసినా, చివరకు విద్యుత్తు బిల్లులు చెల్లించకపోయినా, తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే తామే రంగంలోకి దిగి కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సంస్థలపై బిఆర్ఎస్ దాడలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు.

## పదవి కాపాడుకునేందుకే ఢిల్లీ పర్యటనలు

**- సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి విమర్శలు**

**హైదరాబాద్,జూలై7**( వెలుతురు):



ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడానికే తరచూ ఢిల్లీ పర్యటనకు వెళు తున్నారని బిజెపి ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇప్పటి వరకు నలభై పర్యాయాలు ఢిల్లీకి వెళ్ళారని ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. అధిష్టానాన్ని మచ్చిక చేసుకోవడానికి ఢిల్లీ వెళుతున్నారు తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం కాదని ఆయన తెలిపారు. అధిష్టానాన్ని కలిసేందుకు వెళుతున్నందున నామమాత్రంగా కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏకాణా కూడా ఇవ్వలేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యను ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణ అభివృద్ధికి ఇప్పటి వరకు కేంద్రం పన్నెండు లక్షల కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. ఏయే పథకాలకు కేంద్ర నిధులు వచ్చాయో తెలుపుతూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గతంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని ఆయన చెప్పారు. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల్లో 32 జిల్లాల రోడ్లను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించడం జరిగిందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి వివరించారు.

## సంపాదకీయం..

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్ధాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్ధతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు.

ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషధ మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

## అటవీ సంపదను పునరుద్ధరణ

**- ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి**

**- అప్పడే లక్ష్యం చేరుకోగలం**



**నిజామాబాద్,జూలై7( వెలుతురు):** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

# దోపిడీ నుండి నిర్లక్ష్యం వరకు దేశాన్ని వెనక్కి నెట్టిన పాలనల చరిత్ర

భారతదేశం ఒక సమృద్ధ దేశంగా ఉన్నా, శతాబ్దాల కాలంగా దోపిడీకి గురైంది. తొలుత మొఘలుల పాలనలో, ఆ తర్వాత బ్రిటిష్ పాలనలో ఈ దేశం దోచబడ్డది. ముఖ్యంగా బ్రిటిష్ వారు ఈ దేశాన్ని పూర్తిగా ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా ఖాళీ చేసి వెళ్లిపోయారు. 200 సంవత్సరాలకు పైగా వారి పాలనలో ఈ దేశ సంపదను వెనక్కి ఇంగ్లాండ్‌కు తరలించారు. భారతదేశ జీడీపీ ప్రపంచంలో 1700లో 24% కాగా, 1947 నాటికి అది 3%కి పడిపోయింది. బ్రిటిష్ పాలన కేవలం దోపిడీ గాదని, దేశ ఆత్మవిశ్వాసాన్ని తొలగించే విధంగా సాగింది.ఆదిపాటిగా రైల్వేలు, సివిల్ సర్వీసులు వంటి వ్యవస్థలను నెపంగా చూపినా, అవి పూర్తిగా బ్రిటిష్ వ్యాపార, పాలనా ప్రయోజనాల కోసమే ఏర్పాటు చేయబడ్డాయి. దేశంలోని వ్యవసాయ రంగాన్ని నాశనం చేయడం, చేతి వృత్తులను అణిచివేయడం, పన్నుల పేరుతో రైతులను అప్పుల బానిసలుగా మార్చడం వంటి చర్యల వల్ల గ్రామీణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది.1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత, ప్రజలు ఆశించిన మార్పు త్వరగా రాలేదు. దేశాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత తొలినాళ్లలో కాంగ్రెస్ పార్టీకి లభించింది. అయితే ప్రారంభ దశలో కొన్ని మంచి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, సమయానికి అనుగుణంగా మారదలచుకోని పాలన, అవినీతికి తలవొగ్గిన నాయకత్వం దేశాన్ని మరో దోపిడీ మూడ్‌లోకి నెట్టింది. కాంగ్రెస్ పార్టీ సుమారు 55 సంవత్సరాల పాటు దేశాన్ని పరిపాలించింది. అయితే ఈ పాలనలో అనేక భారీ కుంభకోణాలు చోటు చేసుకున్నాయి. 1980లలో భోఫోర్స్ కుంభకోణం, 1990లలో హర్షద్ కుంభకోణం, 2000లలో 2జీ స్పెక్ట్రమ్, కొయల్ బ్లాక్ కేటాయింపులు, కామన్వెల్త్ గేమ్స్ కుంభకోణాలు దేశాన్ని దిగజార్చాయి. వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొద్ది మంది రాజకీయ నాయకులు, వ్యాపార దోపిడిదారులు లూటీ చేసుకున్నారు.ప్రజల ప్రాథమిక అవసరాలైన కూడు, గుడ్డ, వసతి, ఉద్యోగం లాంటివి దశాబ్దాలు పాటు ఉపేక్షించబడ్డాయి. “గరిబీ హటావో” అనే నినాదాలు వినిపించినా, వాస్తవానికి ఆ గరిబీ పెరిగిపోయింది. పట్టణాల్లో చెత్త ప్రాంతాలు విస్తరించాయి, గ్రామాల్లో ఉపాధి కొరత పెరిగింది, ఉద్యోగాలు కొంతమందికే పరిమితమయ్యాయి. సామాన్య ప్రజలు ఏదో సంక్షేమ పథకం కోసం ఏమ్మెల్యే, ఎంపి ల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇంతకాలం కాంగ్రెస్ పాలనలో వికేంద్రీకరణలేకపోవడం, నిర్ణాయకత్వం లేమి, అవినీతిపై చర్యలు తీసుకోకపోవడం, పునాదిస్థాయిలో విద్య, ఆరోగ్యంపై పెట్టుబడుల పెట్టకపోవడం, దేశాన్ని వందేళ్ల వెనక్కి నెట్టి వేసింది. ఒక అభివృద్ధి చెందుతున్న దేశం స్థానంలో మన దేశం ఇంకా అభివృద్ధి చెందాల్సిన దేశంగా మిగిలిపోయింది. ఈ స్థితిని చూసినప్పుడు ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చిన బ్రిటిష్‌లు కనీసం తాము విదేశీయులమని తెలుసుకుని దోపిడీ చేసారు. కానీ మనం ఎన్నుకున్న మన నాయకులే ౦ ప్రజల పన్ను రూపంలో వచ్చిన ధనాన్ని



మన్నారం నాగరాజు

దోచుకుంటూ, తామే ప్రజల పాపాన్ని పోగుచేసారు. ఈ దేశంలో ఉన్న సామాజిక అసమానతలు, విద్యా లోపాలు, ఆరోగ్య సమస్యలు, నిరుద్యోగిత వంటి సమస్యలు ౦ ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తాయి.స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, అవకాశ సమానత్వం, జీవన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. కానీ బ్రిటిష్ దోపిడీకి సమానంగా కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన అవినీతి, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం, ప్రజల భవిష్యత్తుపై అనాసక్తత ౦ ఇవన్నీ కలసి దేశాన్ని వంద సంవత్సరాల వెనక్కి నెట్టి వేసాయి. ఇప్పుడు మిగిలిందేమంటే ౦ పేదరికం, నిరుద్యోగం, అసమానత. ఇది కేవలం ప్రభుత్వాల అపరాధం మాత్రమే కాదు, ప్రజల జాగృతత లేమికి కూడా గుర్తుగా నిలుస్తుంది. ఇకపై ప్రజలు చైతన్యంతో, బాధ్యతతో, తమ హక్కులపై అవగాహనతో ముందుకు వెళ్లాలి.

### కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల సంగతేంటి? - ప్రజల ఆశలను ఎక్కడ పోగొట్టారు?

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 16 నెలలు పూర్తవుతున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు వాస్తవానికి మూడు పువ్వులు ఆరు కాయలైనట్టు తయారయ్యాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిప్పికొట్టి, ప్రజల ఆశల నడకగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు పాత పద్ధతిలోనే ప్రజల నమ్మకాన్ని చిన్నాభిన్నం చేస్తోందనే విమర్శలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా యువత, రైతులు, గిరిజనులు, పేద కుటుంబాలు ఎదురుచూస్తున్న హామీలు ఎక్కడా అమలవుతున్నట్టు కనిపించడంలేదు.

### ఫీజు రీయింబర్స్మెంట్ - మళ్లీ మాయ?

ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో విద్యార్థులకు కాంగ్రెస్ పెద్ద వాగ్దానాలే చేసింది. కానీ ఇప్పటి వరకూ పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ఎందరో పేద విద్యార్థులు ట్యూషన్ ఫీజులు కట్టలేక కళాశాలల నుంచి వెలివేయబడుతున్నారు. గత ప్రభుత్వంలో ఆలస్యం అయినా చెల్లింపులు జరిగేవి. ఇప్పుడేమో అమలు గురించి అధికార యంత్రాంగమే అంధకారంలో ఉంది.

### యువతకు ఇదేనా గ్యారంటీ?

### రేషన్ కార్డులు - భరోసా లేదా?

పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటికీ వాటి పంపిణీపై స్పష్టత ఇవ్వలేదు. ఎన్నో కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా, ప్రభుత్వ స్పందన తక్కువగా ఉంది. అధికారంలోకి వచ్చాక తొలుత చేయాల్సిన పని ఇది కావాలి, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

### నిరుద్యోగ భృతి - యువతకు ద్రోహమేనా?

ఇది ముఖ్యంగా నిరుద్యోగ యువత కోసం ప్రకటించిన హామీ. నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వబోతున్నామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎంపిక ప్రక్రియ లేదు, పత్రాల సమర్పణ గడువు లేదు – నిరుద్యోగుల ఆకాంక్షలపై నీళ్లు చల్లినట్టుగా ఉంది. దీనిపై మంత్రి స్థాయిలో ఎలాంటి ప్రకటన లేకపోవడమే విచారకరం.

### 200 యూనిట్లు ఉచిత విద్యుత్ - మాటే మిగిలిందా?

గృహ వినియోగదారులకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ ఇవ్వబోతున్నామని చెప్పిన హామీ, ఇంకా అమలవలేదు. అధికారంలోకి వచ్చి సంవత్సరానికి పైగానే అవుతోంది. ఈ హామీపై మౌనం తప్ప ఇంకేమీ లేదు. ప్రజల నెలవారీ బిల్లులు తగ్గుతాయని భావించిన గృహిణులు, ఇప్పుడు నాటి మాటలు తలుచుకుంటూ బాధపడుతున్నారు.

### కౌలుదారులకు న్యాయం జరిగిందా?

రైతులు – ముఖ్యంగా కౌలుదారులు – ఈ ప్రభుత్వంపై చాలా నమ్మకం పెట్టుకున్నారు. వారికి ప్రత్యక్షంగా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు వారికి లబ్ధి లేదనే వాస్తవం తేటతెల్లమవుతోంది. నిజానికి, రైతుల ఓట్లు లెక్కలు పెంచినవే కాని, వారి బాధలు మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు.


### నాయకుల స్వలాభమే లక్ష్యమా?

ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన నాయకులు ఇప్పుడు తమ స్వలాభాలకే పరిమితమవుతున్నట్టు కనిపిస్తోంది. నియామకాల్లో, ప్రభుత్వ శాఖల్లో, నిధుల కేటాయింపుల్లోనూ, స్థానిక ప్రాధాన్యత కంటే రాజకీయ లాభాలను గమనిస్తున్నాము. ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చలకంటే, పదవుల కోసం నాయకుల మధ్య సుదీర్ఘ తగాదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు పాత పద్ధతిలోనే ప్రజలను మోసం చేస్తోందని అనిపించడం చాలా బాధాకరం. ప్రజల జీవితాలలో మార్పు తీసుకురావాల్సిన ప్రభుత్వం, హామీలు మరిచిపోయి, పాత పాలకుల మాదిరిగా ప్రవర్తిస్తే, ప్రజాస్వామ్యం పట్ల ప్రజల్లో నమ్మకమే నశించిపోతుంది. ఇంతకాలం ప్రజలు ఓపికగా చూశారు. కానీ ఇక మౌనంగా ఉండకుండానే తిరిగి ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజల నమ్మకాన్ని కోల్పోతే మరలా గెలవాలన్న ఆశలు ఓ మాయగాంధర్వం కావచ్చు!

**(ఆధ్యాత్మిక చింతన )**

## మంచీ చెడుల విశ్లేషణ !

**తిరుమల,జూలై7( వెలుతురు):** జీవితం అంటేనే మంచిచెడుల కలయిక. మంచిని ఎంచుకుంటే సుఖయంగా, చెడును ఆచరిస్తే కష్టాలమయంగా మారుతుంది. దీనికి ఎవరినో అడగాల్సిన పనిలేదు. మన మనసే ఏది మంచో ఏది చెడో ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటుంది. మనుషుల్లో మనకు ఇద్దరు కనిపిస్తారు. ఒక్క మనిషిలో ఇద్దరా... ఎలా? అవును. ఆ ఇద్దరిలో ఒకడు మంచివైపు లాగుతుంటాడు. మరొకడు చెడువైపు లాగుతుంటాడు. ఆ ఇద్దరు మనుషులకు ప్రతీకలే ఈ మంచి, చెడులు. మనిషి జ్ఞానాన్ని ఆర్జించినప్పుడు, మనసులోని చెడును బయటికి తరిమేసే అవకాశం కలుగుతుంది. అజ్ఞాని అయినవాడి ప్రవృత్తి ద్వంద్వంగా కొనసాగుతుంటుంది. అతడి ఆలోచనా విధానం అస్తవ్యస్తంగా



ఉంటుంది. పరిణతి పొందని మనసు ఏదో ఆలోచిస్తూంటుంది. పైకి మాట తీరు మరోలా ఉంటుంది. ఆంతర్యంలోని ఆలోచనకు, మాటకు పొంతన ఉండదు. పైకి అతి వినయం చూపించేవాడి లోపల ధూర్తుడు తిష్ఠవేసుక్కూర్చుంటాడు. కామ క్రోధాల్లో ఏదో ఒకటి అతణ్ని ఆడిస్తూనే ఉంటుంది. అటువంటి వాణ్ని లోకం ఓసారి నమ్మినా రెండోసారి నమ్మదు. అందువల్ల మంచీ చెడులను మనమే విశ్లేషించుకునే అవకాశం భగవంతుడు ఇచ్చాడు. దానిని తర్కించుకునే అవసరం ఉంది. అప్పుడే మంచివైపు అడుగువేయ గలుగుతాం.

### కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు కు శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి...




**కూకట్ పల్లి జూలై 7 వెలుతురు:**

కూకట్ పల్లి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట సుబ్బారావు, వివేకానంద నగర్ డివిజన్ ఎస్సై చంద్రశేఖర్, ఎస్సై డీన్ రామకృష్ణ లను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనం పల్లి పురేందర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్, సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.

### కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు కు శుభాకాంక్షలు తెలిపిన చున్ను పాష...



**కూకట్ పల్లి జూలై 7 వెలుతురు:**

కూకట్ పల్లి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట సుబ్బారావు, ఎస్సై గిరీష్ కుమార్ లను కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండి. చున్ను పాష సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. అన్వర్, ఎండి. కాజా పాషా, ఫిరోజ్, రామకృష్ణ, అభిమన్యు, షేరు దేవేందర్ సాజిద్ తదితరులు ఉన్నారు.

## గీతన్న లకు రియల్ వ్యాపరులు నష్ట పరిహారం చెల్లించాలి

- తెలంగాణ గౌడ సంఘాల డిమాండ్

- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్



**ఘట్కేసర్ వెలుతురు జూలై 07:**

సోమవారం రోజున కొర్రేముల గ్రామం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం పరిదిలో తాటి చెట్లను తొలగించిన సంఘటన ను తెలుకొని కొర్రెముల తాటివనం సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్బంగా సంఘటన స్థలాన్ని సందర్శించి, పరిశీలించడం జరిగింది. తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.. సుమారు 100 సంవత్సరాల చెట్లను తొలగించి, కార్మికుల పొట్టకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, గీతన్న కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.దఈ కార్యక్రమంలో గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణగౌడ్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్ కొర్రేముల గౌడ సంఘం బిక్షపతి గౌడ్ తదితరులు గౌడ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కలెక్టర్ కు భవనం నిర్మాణం కోసం భూమి కేటాంచాలి అని వినతిపత్రం ఇచ్చిన టీజీవోస్ హైదరాబాద్ నగర శాఖ



**హైదరాబాద్ వెలుతురు జూలై 07:**

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మజిస్ట్రేట్ హరిచందన దాసరి, ఐఏఎస్ ను హైదరాబాద్ జిల్లాలో టీజీవోస్ హైదరాబాద్ నగర శాఖ అసోసియేషన్ భవనం నిర్మాణం కోసం భూమి కేటాయింపు అంశంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంలో కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో టీజీవోస్ హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు, లావణ్య, సయీాదుద్దీన్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మూడు దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ల గురించి పోరాడిన మాదిగల పెద్దన్న మందకృష్ణ అన్న కు జన్మదిన పురస్కరించుకొని వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు కొంద్రు పురుషోత్తం, బచ్చిగళ్ల రమేష్, వద్దిగళ్ల బాబు, మల్లెల రఘు

**తుర్కయంజాల్ వెలుతురు జూలై 07:**

# సమాచార కమిషనర్‌లుగా బీసీలను ఎప్పుడు నియమిస్తారు

- సమాచార కమిషనర్లుగా బీసీలు పనికిరారా

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 07:**

ఇటీవల నియమించిన సమాచార కమిషనర్లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రధాన కమిషనర్ మరియు ఐదుగురు కమిషనర్ లలో ఒక్క బీసీ లేకపోవడం చాలా బాధాకరం 54 శాతం ఉన్నటువంటి బీసీలకు ఇంత అన్యాయం చేయడం తగదన్నారు. సమాచార కమిషనర్లుగా బీసీలను ఎప్పుడు నియమిస్తారని అసలు బీసీలు సమాచార కమిషనర్లుగా పనికిరారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రశ్నిస్తున్నాం.బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మీరు మాట ఇచ్చి




ఇప్పుడు కనీసం ఒక్క సమాచార కమిషనరూ ను కూడా నియమించకపోవడంలో ఆంతర్యంమేమిటని జాజుల అన్నారు.

## మెగా మెడికల్ క్యాంపు కి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 07:**

సోమవారం రోజున లైన్స్ క్లబ్ హైదరాబాద్ సాధురం ఐ హాస్పిటల్ మరియు కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ వారు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది, యొక్క మెడికల్ క్యాంపు కి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించడం జరిగింది, డాక్టర్ ప్రదీప్ అగర్వాల్ సుదీర్ గుప్తా సురేందర్ గౌడ్ అరవింద్ కుమార్ బంగాడి యా ఎం సత్యనారాయణ సంజయ్ కుమార్ జెన్, మరియు రెయిన్బో చిల్డ్రన్స్ హాట్ ఇన్స్టిట్యూట్ బంజారాహిల్స్, వారు కూడా పాల్గొనడం జరిగింది.

# స్థానిక సమరానికి బీజేపీ సై

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షులతో బండి సంజయ్ భేటీ
- అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు
- ఎన్నికల్లో గెలుపు బాధ్యతను భుజాన వేసుకోవాలని సూచన
- స్థానిక సంస్థల అభివృద్ధిలో కేంద్ర పాత్రను ఇంటింటా ప్రచారం చేయాలన్న సంజయ్
- నిధులివ్వకుండా పంచాయతీలకు చేస్తున్న అన్యాయంపై ఊరూరా చెప్పాలని బండి



**కరీంనగర్ వెలుతురు జూలై 07:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు కమల దళం సై అంటోంది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్ లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండలాధ్యక్షులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపే వాళ్లెందరున్నారు? అని అడిగిన ప్రశ్నకు దాదాపు అందరూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని చేతులెత్తారు. ఈ నేపథ్యంలో వాళ్లను ఉద్దేశించి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే...

స్థానిక సంస్థల్లో వాతావారణం బీజేపీకి అనుకూలంగా ఉంది. స్థానిక ఎన్నికల్లో పార్టీ హవా ఎంత ముఖ్యమో, ఆ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థికి ఉన్న ఇమేజ్ కూడా అంతే ముఖ్యం. దీనిని దృష్టిలో ఉంచుకని మీ పంచాయతీ, మండల, మున్సిపాలిటీల పరిధిలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న నాయకులంతా పోటీలో ఉండాలి. మిగిలిన వారంతా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకోవాలి. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుందాం. ఆ కసితో నేను పనిచేస్తున్నా. మండలాధ్యక్షులు సైతం తమ తమ మండలాల పరిధిలో అత్యధిక సర్పంచ్, వార్డు కౌన్సిలర్ స్థానాలను గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకుని ఎన్నికల రంగంలోకి దిగాలి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానంగా రెండు అంశాలను ప్రచారం చేయాలి. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులివ్వకుండా స్థానిక సంస్థలను ఏ విధంగా నీరుగార్చింది? అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులివ్వకుండా ద్రోహం చేసిందనే విషయంతోపాటు 19 నెలల కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకుండా, కనీస అభివృద్ధి పనులు చేయకుండా ఏ విధంగా నష్టం చేకూరుస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దీంతోపాటు గత 11 ఏళ్లలో పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన



నిధులతోనే సాధ్యమైందనే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. రైతు వేదికలు, పల్లె ప్రక్రుతి వనాలు, సీసీ రోడ్లుసహా స్మశాన వాటికల నిర్మాణం దాకా కేంద్రం ఇచ్చిన నిధులతోనే నిర్మించారనే విషయాన్ని ఇంటింటికీ, గల్లీగల్లీకి తీసుకెళ్లాలి.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కేసముద్రం వెలుతురు జూలై 07:**

సోమవారం కేసముద్రం మునిసిపాలిటీ, కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్, పూలే సెంటర్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్, ఎంఎస్పి జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ కుమార్,వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... మాదిగ అని సగరువాంగా చెప్పుకునేలా చేయడమే కాకుండా సబండవర్గాలను ఒక్కతాటిపై నడిపించే విధంగా ముందడుగు వేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, గుర్తింపుకు ఆయన దిక్సూచి మారాడని, ఆనాడు అంబేద్కర్ ఏ విధంగా ప్రజలకు హక్కులను కల్పించాడో అదేవిధంగా ఆయన వేసిన బాటలో తాను కూడా ప్రజలను చైతన్యపరిచే విధంగా మారిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు అరుణ్, నాయకులు శంకర్ లు మాట్లాడుతూ అరుణ్,గత 30 సంవత్సరాల నుండి ఏ బి సి డి వర్గీకరణ కోసం ఏర్పడిన ఉద్యమం 30 సంవత్సరాలుగా అలుపెరగని ఉద్యమం చేసి గతంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తీసుకొచ్చి కేంద్రంలో ఉన్న బిజెపి వర్గీకరణ ఆమోదింప చేసేలా ఒత్తిడి



తీసుకొచ్చి సాధించుకున్న ఘనత మందకృష్ణ మాదిగ అని,ఆయన నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఉండబడిన ప్రతి మాదిగ బిడ్డ చేశారని వారు తెలిపారు.ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమాలు చేసి వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ పెంచడంలో ప్రభుత్వాల పైన ఉద్యమాలు చేసి తెల్ల రేషన్ కార్డుదారులకు 4 కేజీలు ఉన్న బియ్యాన్ని 6 కేజీలకు పెంచడంలో గుండె జబ్బుల బారిన పడిన పిల్లలకు పెద్దలకు ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించి రోగాన్ని నయం చేయించాలని ఉద్యమం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉన్నదని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ప్రమోషన్ కావాలని ఉద్యమం చేసిన సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉందని, ప్రజలందరూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో భాగ మయ్యారని వారు తెలిపారు. కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ అంబేద్కర్ సెంటర్లో ఎంఎస్పీ జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ ఆవిష్కరించగా పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల




అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగేందర్ మాజీ వార్డ్ సభ్యులు తుంపిల్ల వెంకన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము రవీందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు,దండు శ్రీనివాస్. మిట్టగడుపుల బిక్షం,మిట్టగడుపల జలంధర్,అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, గద్దలయాక స్వామి,మిట్ట గడుపుల యాకయ్య,వీహెచ్పీఎస్ మండల నాయకులు మోదం రవీందర్ గౌడ్, ఎండి మహబూబ్, వల్లందాస్ సుధాకర్, వలందాస్ సుదర్శన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జన్ను కట్టయ్య,గడిపల్లి యాకయ్య.,ప్రభు జీవన్ పాస్టర్,వల్లందాస్ సుధాకర్,పాస్టర్ బజాజ్ షోరూం లింగరాజ్, కోరుకొండ పల్లి గ్రామ అధ్యక్షులు మాంకాల కర్ణాకర్ మాదిగ, సోమారపు వెంకటయ్య, ఏర్పుల మహేష్, కొండేటి కళాధర్, గుండేటి యాకయ్య, కొమ్ము ప్రభాకర్, పందుల ఎల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి రాకపోకలకు పర్మిషన్ ఇవ్వాలి

- కాల్టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి మరోవైపు మెట్లు నిర్మించాలి.

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించిన సిపిఐ నాయకులు.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07**

బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని, రాకపోకలు సాగించేందుకు, పర్మిషన్ఇవ్వాలని, కాల్టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి, మరోవైపు మెట్ల నిర్మాణం చేపట్టాలని, బెల్లంపల్లి పట్టణ సిపిఐ నాయకులు, సోమవారం పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాల్ టెక్స్ ఫ్లైఓవర్ కు రెండు సైడ్ లకు ఉండవలసిన మెట్లను, ఫ్లైఓవర్ నిర్మాణం అప్పుడు ఒకే సైడ్ కు మెట్లను నిర్మించారని, రెండవ వైపు నుండి ఫ్లైఓవర్ పైకి పోవడానికి వీలు లేకుండా ఉందని, దానివల్ల ప్రజలు రైల్వే ట్రాక్ దాటుతూ ఇబ్బంది పడుతున్నారని, రెండవ వైపు కూడా మెట్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రాంనగర్ అండర్ బ్రిడ్జి నుండి హనుమాన్ బస్తి, బజార్ ఏరియా, కాల్ టెక్స్, ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండేదని, మూడవలైన నిర్మాణం కోసమై మూసివేసిన రాంనగర్ అండర్ బ్రిడ్జిని, మూడవ లైను నిర్మాణం పూర్తి అయినందున, యధావిధిగా రాకపోకలు కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బెల్లంపల్లిలో



నవజీవన్ ఎక్స్ప్రెస్, అప్ జిటి ఎక్స్ప్రెస్సు, దక్షన్ ఎక్స్ప్రెస్ లను ఆపాలని కోరారు. స్పందించిన జిఎం, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడేపు రాజమౌళి, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, బొల్లం తిలకంబెడ్కర్, రత్నం రాజం, తదితరులు పాల్గొన్నారు. ఇవ్వడం జరిగినది. దానికి వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని తెలియపరిచినారు.

https://epaper.velthuru.com

నల్గొండ

వెలుతురు

# రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి మెమోరండం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 07:**
రహదారి బృంగ్లాలో రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్ష ఆధ్వర్యంలో చర్చించి నియోజకవర్గ సాధన కోసం, ఉద్యమ కార్యాచరణ ఎలా చేయాలో చర్చించడం జరిగింది , దానిలో భాగంగానే ఈరోజు రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు మాట్లాడుతూ 1952 లో స్వాతంత్రం వచ్చిన తర్వాత రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడి ఎందరో మహానుభావులు పాలించి, ఎమ్మెల్యేలుగా గెలుపొంది రామన్నపేట కు ప్రాతినిధ్యం వహించారు. 2008లో డిలిమిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేటని రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు తిరిగి పునర్విభజనలో భాగంగా 2026 లో పాత నియోజకవర్గమైన రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా అమలు చేసే అవకాశాలు ఉన్నందున చుట్టుపక్కల ఉన్న నారాయణపురం, చౌటుప్పల్, వలిగొండ, మోత్కూరు, చిట్యాల మండలాలని కలుపుకుని



నియోజవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నియోజకవర్గం ఏర్పడేంతవరకు రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి పోరాడుతుందని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గాన్ని సాదించుకోవడానికి అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని అయినా, రాష్ట్ర ప్రభుత్వాన్ని అయినా కదిలించి, సాధించుకుంటామని అన్నారు, ప్రతిపక్షాల మద్దతూ కోరతామని తెలియజేసారు. మెమోరండం ఇచ్చిన వారిలో బొడ్డుపల్లి లింగయ్య, కన్నెగంటి వెంకటేశ్వరా చారి, యాదాసు లక్ష్మణ్, ఎస్.కె చాంద్, ఎండి ఫజల్, ఎర్ర. రమేష్ గౌడ్, గంగాపురం యాదయ్య, పరిటాల రవి గౌడ్, వర్కాల గోపాల్, నోముల శంకర్,జెట్టి శివకుమార్, బందెల అశోక్, బత్తుల సత్తయ్య, వీరమల్ల ముత్తయ్య, గడ్డం యాదగిరి, శ్రీ రామోజీ నరసింహ చారి, బొడ్డుపల్లి కాదయ్య, దండుగుల రాములు, బొడ్డు శంకరయ్య, పెండెం రవీందర్, మొగిలి కృష్ణ, కర్రె మల్లయ్య ,కూనూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు ,బురదమయంగా మారిన రోడ్డును మరమ్మత్తు చేయాలి

**- సిపిఎం ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో మట్టి,డస్ట్ పోసి శ్రమదానం.**

**- సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన తప్పదు.**

**- సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 07**

రామన్నపేట–కొమ్మాయిగూడెం దారిలో విజయ హాస్పిటల్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేసి గుంతల మాయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సొంత నిధులతో మట్టి,డస్ట్ పోసి గుంతలు పూడ్చి స్వయంగా సిపిఎం కార్యకర్తలు శ్రమదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేకమంది నిత్యం ప్రయాణం చేసే ప్రధానమైన రహదారి కావడంతో హాస్పటల్ నుండి వచ్చే మురికి నీరు విడుదలతో రోడ్డంతా బురదమయంగా మారి పాదాచార్లకు,వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్న అనేకసార్లు విన్నవించిన ఆర్ & బి అధికారులు పెడచెవిన పెట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం కోసం శిలాఫలకం వేసిన రెండు నెలలు కావస్తున్న ఇప్పటికీ నిర్మాణం జరగలేదని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేసి నూతన రోడ్డు వేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ & బి కార్యాలయం ముందు ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు , బావండ్లపల్లి బాలరాజు,డివైఎఫ్ఐ మండల




అధ్యక్షుడు శానకొండ రామచంద్రం,నాయకులు అప్పం సంతోష్,ఆముద ఆంజనేయులు, రసాల రమేష్, వేముల మల్లేశం, పల్లె సత్యం ,బాబుచారి,బోల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి.... పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గుండ్లసోమారం గ్రామానికి చెందిన జాడి తిరుపతి తమ తాతల నుండి కాస్తులో ఉన్న తమ భూమిని అటవీశాఖ వారు తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారించి తమకు పూర్తి హక్కు కల్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సింగాపూర్, గుత్తదారిపల్లి, ఆర్ %డ% ఆర్ కాలనీ–1 అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సమ్మయ్య తమ దరఖాస్తులో తమ కాలనీలో గోదావరి నీరు అందించాలని, మురుగు కాలువల వ్యవస్థ, కమానా బోర్డులు, అంగన్వాడీ కేంద్రం, బోర్వెల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం బుద్దారం అంగన్వాడీ టీచర్ తగరం సునంధ తాను పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రానికి భవనం లేదని, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో



నిర్వహించడం జరుగుతుందని, ఈ కేంద్రం ద్వారా 20 మంది పిల్లలు, 4గురు తల్లులు సేవలు పొందుతున్నారని, ఈ కేంద్రానికి స్వంత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామానికి చెందిన జి. అశోక్ తమ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గది, వంటశాల, ఒక తరగతికి మరమ్మత్తులకు సంబంధించిన పనులు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన తోట సతవ్వ తన మామయ్య నుండి తమకు రావలసిన వాటా భూమితో పాటు తన స్వంత భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములు, సింగరేణి క్వార్టర్లు, షాపులు కబ్జాకు గురయ్యాయని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో రహదారులు మూసివేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఈ మేరకు బెల్లంపల్లిలో హైడ్రా తరహా కార్యాలయం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన సింగిరెడ్డి లావణ్యరెడ్డి తాము కిరాయికి ఉంటున్నామని, తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామానికి చెందిన దమ్మ సూర్య తనకు వృద్ధాప్య ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.దఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షా కిట్ల తో ప్రమాదాల నివారణ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07**



గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం లతో కలిసి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమంలో భాగంగా కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80 శాతం వరకు ప్రమాదాలు తగ్గాయని, కాటమయ్య రక్షా కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత పొంది 19 మంది గౌడ కులస్తులకు కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గౌడ కులస్తులు కాటమయ్య రక్షా కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ–మద్యనిషేధ శాఖ సి.ఐ. సమ్మయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సురేష్, నరేష్, శ్రీధర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగు గ్రామపంచాయతీ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

**- గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్గ్రే ఇవ్వాలి**

**- పంచాయతీ కార్యదర్శి పైన కేసు నమోదు చేయాలి ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి**

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 07 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం నల్లవాగు గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో నల్లవాగు గ్రామ పంచాయతి కార్మికుడు రాములు ఈరోజు నల్లలు తిప్పుతుండగా అక్కడే పడి అక్కడికక్కడే మృతి చెందాడు పని ప్రదేశంలో చనిపోయిన కార్మికుడికి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని కార్మికుడికి న్యాయం చేయాలని కార్మికుడికి అనేక సౌకర్యాలు ఉన్న నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ చేయాలని



డిమాండ్ చేశారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు జీవిత కాలం తన వృత్తి గ్రామపంచాయతీ సేవ చేయాలని నిర్ణయం చేసుకున్న అతనికి ప్రభుత్వం అండగా నిలవాలి అన్నారు దీనిపట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించకుంటే ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆనంద్ అశోక్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07
జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్,



వెంకటేశ్వర్లు, తహశిల్దార్లు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్కోర్స్ టీమ్ను ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆశయాలను సాధిస్తాం

**- నోముల చిరంజీవి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామన్నపేట**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 07**
ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నోముల చిరంజీవి అధ్యక్షతన ఘనంగా జరిగినవి. ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అంటే ఒక ప్రజా ఉద్యమం అని నాడు రాజశేఖర్ రెడ్డి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటాలను చూసి ఆరోగ్యశ్రీ కార్యక్రమనికి ఉత్తర్వులు జారీ చేసినారు. నేడు లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందుతున్నది.వికలాంగులకు పెన్షన్ కార్యక్రమం గానీ, విద్య, వైద్యంలో కానీ సామాజిక ఉద్యమాల్లో కానీ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కానీ ఎమ్మార్పీఎస్ ది కీలకపాత్ర అని తెలిపినారు. ఎమ్మార్పీఎస్ ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల చిరంజీవి. సీనియర్ నాయకులు వీర్లపల్లి మల్లయ్య, గాదే ఐలయ్య, మేడి శంకరయ్య, గట్టు యాదయ్య, రవి, లింగయ్య, మేడి స్వామి, బొడ్డు శంకరయ్య, బొడ్డు సైదులు, బిక్షం, గాద సైదులు, గురుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో కాంగ్రెస్ నాయకుల స్కాంలు

**- చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే నకిరేకల్.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 07**
ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకులు స్కాంలకు తెరలేపారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. సోమవారం నాడు రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో పార్టీ కార్యకర్త పరామర్శ అనంతరం పల్లివాడ గ్రామంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క పథకం అమలు చేసింది. లేదు, ఒక్క ప్రాజెక్టు కట్టింది లేదు. కానీ నెలకు ఏకంగా 10 వేల కోట్లు అప్పులు చేస్తూ రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నడని ఫైర్ అయ్యారు. పథకాల పేరిట కాంగ్రెస్ నాయకులు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపించారు.గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, లబ్దిదారుల్లో అర్హులు కాకుండా కాంగ్రెస్ నాయకులే ఉన్నారని ఆరోపించారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా ఆపేశారని చివరకు ఎరువులు కూడా లేకుండా చేసి రైతుల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేష్, నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ కొండూరు శంకర్, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్, మునిపంపుల మాజీ ఎంపిటిసి గాదె పారిజాత, జనంపల్లి మాజీ ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు, సూరారం మాజీ ఎంపిటిసి దోమల సతీష్, మునిపంపుల గ్రామశాఖ అధ్యక్షులు మామిళ్ల అశోక్, నాయకులు ఉడతల శ్రీనివాస్, డోగిపర్తి జానకిరాములు, మామిడి పాండురెడ్డి, ఎడవెల్లి భిక్షం, ఎండి అమేర్, జాడ సంతోష్, ఆవుల శ్రీధర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 07**
మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి నాయకులు మేడి రాజు జన్మదిన సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు జంగిలి నరసింహ, కోళ్ల కిషన్, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, బాలగోని శివ, ఎండి మోసబ్, పావిరాల నరసింహ,ఎండి అంజద్, వంగాల ఉపేందర్, మేడి అభి, కొత్త సిద్దు తదితరులు పాల్గొనడం జరిగింది.



సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ని, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని కలిసి పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సమీక్షలో పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 07:**

## లచ్చన్న పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ వెలుతురు జూలై 07:**
ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనిషా తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న సోమవారం హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చన్న పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## బిజెపి ఇంటి సమస్య పరిష్కరించుకుంటే మంచిది: దానం

**హైదరాబాద్,జూలై7( వెలుతురు):**
బిజెపి పార్టీ అంతర్గత సమస్యలు పరిష్కరించుకుంటే మంచిదని కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు తమదే అని అన్నారు. ఈ సందర్భంగా దానం గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..సిఎం రేవంత్ రెడ్డి సవాల్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్వాగతించాలని సూచించారు. సికింద్రాబాద్ కుకేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలి? అని ప్రశ్నించారు. పేరుకే పసుపు బోర్డు.. కనీసం ఆఫీస్ కూడా లేదు అని విమర్శించారు. తన మంత్రి పదవి అధిష్టానం డిసైడ్ చేస్తుంది అని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

**హైదరాబాద్,జూలై7( వెలుతురు):**
కాలుకు సర్జరీ చేస్తే గుండెపోటుతో బాలుడు మృతి చెందాడని వైద్యులు చెప్పిన సంఘటన హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని టిఎక్స్ ఆస్పత్రిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏడేళ్ల బాలుడి కాలుకు దెబ్బతాకడంతో టిఎక్స్ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యులు కాలుకు చీము పట్టిందని ఆపరేషన్ చేయాలని సూచించారు. వైద్యం వికటించి బాబు మృతి చెందడంతో గుండెపోటుతో చనిపోయాడని వైద్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని బాలుడి తల్లిదండ్రులు,బంధువులు ఆందోళనకు దిగారు.

## తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు

**- అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం**

**- కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్, జూలై7(వెలుతురు):**
తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. అయితే భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.

## గవర్నర్ పర్యటనతో పలువురు విద్యార్థి నేతల అరెస్ట్

**వరంగల్,జూలై7( వెలుతురు)**
తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం వరంగల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. కాకతీయ యూనివర్సిటీ– 23వ స్నాతకోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా వరంగల్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. గవర్నర్ పర్యటనను అడ్డుకుంటారన్న అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేశారు. వారిని కాకతీయ యూనివర్సిటీలోని పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయడంతో వరంగల్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు. తమను అక్రమంగా నిర్బంధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తోటలో దాచిన గంజాయి పట్టివేత

**భద్రాచలం,జూలై7( వెలుతురు):**
అశ్వరావుపేట, దమ్మపేట మండలాల సరిహద్దు గ్రామమైన అచ్యుతాపురం సమీపంలోని ఓ ఆయిల్ పామ్ తోటలో సోమవారం ఉదయం భారీగా గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు. రవాణాకు సిద్ధం చేసి దాచిటనట్లుగా గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఆయిల్‌పామ్ తోటను ఆనుకొని ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి 44 ప్యాకెట్ల గంజాయిని దాచి ఉంచాడు. ఆదివారం రాత్రి భారీగా వర్షం కురవడంతో.. కాలువలో ప్యాకెట్లు పైకి తేలాయి. ఉదయాన్నే తోటలోకి వచ్చిన యజమాని పంట కాలువలో ప్యాకెట్లను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్లు– అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు తీసుకువచ్చారు అనే అంశాలపై విచారణ సాగిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

# వందే భారత్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్లో లో ఆపాలి

### సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సందీప్ మాథుర్ కు వినతి పత్రం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07**
సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సందీప్ మాథుర్ మంచిర్యాల రైల్వే స్టేషన్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి వందే భారత్ ఎక్స్ప్రెస్ ని మంచిర్యాల రైల్వే స్టేషన్లో ఆపాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.....మంచిర్యాల పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్ అటు మహారాష్ట్ర అయినా సిర్వాంచ, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న చుట్టుపక్కల ప్రతి గ్రామాల్లో, జిల్లాలో కేంద్ర బిందువు మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్లో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం మరియు యువతి, యువకులు ఉద్యోగాల కోసం, చికిత్స నిమిత్తం, ఎందరో ప్రజలు రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ కు వెళ్లడం జరుగుతుందని, అటు రోడ్డు మార్గం ద్వారా వెళ్లాలంటే కనీసం 6 నుంచి 8 గంటల సమయం ప్రయాణం చేయాల్సి వస్తుందని, రైల్వే మార్గం ద్వారా వెళ్లాలంటే 4 గంటల సమయం పడుతుందని, వేరే రైలుకు క్రాసింగ్ పెట్టారంటే కనీసం 6 గంటల సమయం పడుతుందని, దీని ద్వారా అత్యవసరంగా ప్రయాణం ఉన్న వారి పరిస్థితి మరి దారుణంగా మారుతుందాని, తమరు ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైలును మంచిర్యాల రైల్వే స్టేషన్లో ఆపినట్లైతే ఎందరో విద్యార్థిని విద్యార్థులకు యువతి, యువకులకు అదే విధంగా ఎంతోమంది పేద ప్రజలకు మేలు చేసినవారు అవుతారని, కావున వందే భారత్ రైలును మంచిర్యాల రైల్వే స్టేషన్ లో ఆపాలని విద్యార్థి సంఘాల తరపున మేము వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చేరాల వంశీ జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాళ్ల హరీష్ గౌడ్ బీసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేశంలోనే ఎపి పాఠశాలలు ముందుండాలి

**- విద్యలో నెంబర్‌వన్ చేయడమే నా లక్ష్యం**

**- అందుకే ఛాలెంజ్‌గా విద్యాశాఖను చేపట్టా**

**- విఆర్ స్కూల్ ప్రారంభోత్సవంతో మంత్రి లోకేశ్**



**నెల్లూరు,జూలై7( వెలుతురు):**
ఎపిలో స్కూళ్లను భారతేధంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతానని విద్యాశాఖ మంత్రి లోకేశ్ అన్నారు. స్కూళ్లను ఆధునీకరించి, విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నానని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకునేట ప్పుడు.. కష్టమైన శాఖ ఎందుకు తీసుకున్నారని చాలా మంది నన్ను అడిగారు. పవిత్రమైన బాధ్యతతో స్వీకరించిన పనిని ఇష్టంగా చేస్తున్నా. ప్రైవేటు– పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నా. యూనిఫామ్‌లు, మౌలిక సదుపాయాలతో పాటు– అన్నింటిని మెరుగుపరిచాం. ప్రపంచంతో పోటీ–పడేలా విద్యార్థులకు మెరుగైన సాంకేతికత అందిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు. భూమి కంటే ఎక్కువగా మన భారం మోసేది అమ్మ అని.. అందుకే తల్లికి వందనం పేరుతో తల్లిని గౌరవిస్తూ ముందుకు వెళుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లాలోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను చూస్తే దేవుళ్లు గుర్తొస్తారని తెలిపారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్ పాఠశాల ఆరు నెలలు కిందట ఘోరమైన పరిస్థితి చూస్తే చాలా ఆశ్చర్యపడ్డానని... ఇప్పుడు చూసి అసూయపడుతున్నట్లు–చమత్కరించారు. చాలా చక్కగా మంత్రి నారాయణ వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని అభినందించారు. నెల్లూరులోనే ఇలాంటి అత్యాధునిక స్కూల్ ఎక్కడా లేదని... అందుకే ఇక్కడ చేరామని పిల్లలు చెబుతున్నారన్నారు. సౌత్ ఇండియాలో ఇన్ని వసతులు ఉన్న స్కూల్ మరొకటి ఉండదేమో అని చెప్పుకొచ్చారు. మంత్రి నారాయణ, ఆయన కుమార్తె శరణి చేసిన కృషి చాలా గొప్పదని మంత్రి కొనియాడారు. రాష్ట్రంలో పేద కుటుంబమే ఉండకూడదని... ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని సీఎం చంద్రబాబు 4 తీసుకొచ్చారని తెలిపారు. మంగళగిరిలో ఓడిపోయినప్పుడు బాధపడ్డానని.. కానీ గెలవాలనే లక్ష్యంతో కష్టపడి, అత్యధిక మెజార్టీతో గెలుపొందానని వెల్లడించారు. అందరూ వద్దన్నా కూడా కష్టమైన విద్యాశాఖ తీసుకున్నానని తెలిపారు. ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గాయకుడు ఎస్పీ బాలు వంటి వాళ్లు ఈ పాఠశాలలోనే చదివారని గుర్తు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటి వాళ్లు ఇదే పాఠశాల నుంచి వచ్చారన్నారు. మూతబడిన ఈ హైస్కూల్‌ను తిరిగి తెరిపించిన ఘనత మంత్రి నారాయణదే అన్నారు. నెల్లూరులో వీఆర్ మోడల్ పాఠశాలను లోకేశ్ ప్రారంభించారు. తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని, లైబ్రరీలో పుస్తకాలను లోకేశ్ పరిశీలించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా తీసుకొని పాఠశాల ప్రారంభానికి నారాయణ తీవ్రంగా కృషి చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు పాఠశాలను తాను దత్తత తీసుకున్నట్లు– చెప్పారు. పట్టుదల, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చన్నారు. సవాళ్లను స్వీకరించేందుకు అలవాటు పడాలని చెప్పారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓడిపోయా.. కసిగా పనిచేశా. ఐదేళ్లు కష్టపడ్డా.. దాని ఫలితమే ఎప్పుడూ రాని మెజారిటీతో గెలిచానని అన్నారు. అంతకుముందు పీ4 కార్యక్రమానికి ముందుకొచ్చిన పొంగూరు శరణి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డిని లోకేశ్ సత్కరించారు. వీఆర్ స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'వీఆర్' హైస్కూల్ పేరు మార్చడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. వీఆర్ విద్యా సంస్థలు తమ కుటు–ంబ పర్యవేక్షణలోనే ఉన్నాయని, స్కూల్ అభివృద్ధికి మున్సిపల్ మంత్రి సహకరిస్తే కార్పొరేషన్ స్కూల్ అవుతుందా? అని ప్రశ్నించారు.గత వైకాపా ప్రభుత్వం కక్షతో మేనేజింగ్ కమిటీ– అధ్యక్ష పదవి నుంచి నన్ను తొలగించింది. వీఆర్ హైస్కూల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ అనే పదం తొలగించాలి. కార్పొరేట్ విద్యా సంస్థగా మారిస్తే ఇబ్బందులు వస్తాయి. మంత్రి నారాయణ ప్రభుత్వ బడులను దత్తత తీసుకోవాలి. విద్యా సంస్థల ద్వారా ఎదిగాకే మంత్రి నారాయణ రాజకీయాల్లోకి వచ్చారు. కానీ, మా కుటుంబం మొదటి నుంచి రాజకీయాల్లోనే ఉందని ఆనం అన్నారు.

## గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

**- రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి**

**- డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు**



**లక్నో,జూలై7( వెలుతురు):**
ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ – గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి. ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# వారసత్వ హక్కుల పత్రంగా రిజిస్ట్రేషన్

**- వందరూపాయల నామమాత్రపు ఫీజుతో మ్యుటేషన్**

**- ఎపి సర్కార్ ప్రయత్నాలు**




**అమరావతి,జూలై7( వెలుతురు):**
ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఇప్పటికీ దీనిపై సిఎం అంగీకరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్తావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. కానీ ప్రస్తుతం వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ పక్రియ జరగనుంది. అందుకోసం డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు. దీని వల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో మరణ ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలుగా చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే.. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో పని చేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో.. అది కూడా నామమాత్రపు ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది. ఇక రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాలు నమోదు ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఆ వెంటనే ఈ పాస్ బుక్ జారీ అవుతుంది. ఆ క్రమంలో వారసుల వద్ద నుంచి ఈ కేవైసీ సైతం తీసుకుంటారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి.. ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. అందుకోసం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. అందుకోసం రెండు, మూడు మాసాల సమయం పట్టనుందని తెలుస్తోంది.

# గ్రామాల్లో పచ్చదనం నెలకొనాలి

**- వనమహోత్సవంలో అంతా పాల్గొనాలి**



**కామారెడ్డి, జూలలై7(వెలుతురు):** వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కి.మీ పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నామన్నారు.

# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి


**- మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**



**అనంతపురం, జూలలై7( వెలుతురు):**
ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే నిదర్శనమని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదం

**- ఉత్తర్వులు జారీచేసిన ఎపి ప్రభుత్వం**




**అమరావతి, జూలలై7( వెలుతురు):**
అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 30వ తేదీన విజయవాడలో జరిగిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ నిర్వహించినట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త -టె-క్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు తీసుకోవాలని తెలిపింది ప్రభుత్వం. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌ను జూన్ 30 ప్రకటించింది ప్రభుత్వం. ఈ డిక్లరేషన్‌పై సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు- తెలిపింది ప్రభుత్వం.. దేశంలోపే అతి పెద్ద క్వాంటమ్ వ్యాలీ బెడ్‌గా క్వూ చిప్ ఇన్ ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు- ఉత్తర్వుల్లో తెలిపింది. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి లక్ష్యంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ , ఫెలోషిప్‌లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.

# మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

**- ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్, జూలలై7( వెలుతురు):**
మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ÷ూఐఏ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ÷ూఐఏలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు- పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

**- బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు**





**వాషింగ్టన్, జూలలై7( వెలుతురు):**
వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియాలను సభ్యులుగా చేర్చింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచ దేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు- తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు- వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

**- కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం**

**అమరావతి, జూలలై7( వెలుతురు):**
మామిడి కొనుగోలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు నష్టం జరక్కుండా కొనుగోళ్లకు చర్లు చేపట్టింది. ఇందులో భాగంగా మామిడి కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు. ఇందుకోసం మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారు. 50వేల మందికి పైగా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకున్నారు. రైతుల నుంచి పర్లే, ఆగ్రో, కోకోకోలా, పెప్సీ వంటి సంస్థలు.. మామిడి కొనుగోలు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మామిడి రైతుల విషయంలో సత్ఫలితాలను ఇస్తున్నాయి.



ప్రభుత్వ ఆదేశాలతో కేజీ రూ.12 చెల్లించి కొనుగోళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వారు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర మామిడి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు చేశారు. ర్యాంపులు , మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయాలు జరిగాయి. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు అయ్యాయి. మామిడి రైతులకు అండగా ఉన్నామని మంత్రిఅచ్చన్నాయుడు అన్నారు. రైతులకు గత ప్రభుత్వం సరిగా ఆదుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం మామిడిన మద్దతు ఇచ్చి కొనుగోలు చేస్తోందని అన్నారు.


# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

**- మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన**

**- అవశేషాలను జల్లెడపట్టి డీఎన్ఏ టెస్టుకు పంపిన అధికారులు**

**- నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన**

**సంగారెడ్డి, జూలలై7( వెలుతురు):**
పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు.



దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

**- పర్యాటక ప్రభావశీలుల జాబితాలో ఎంపిక**

**- ఆర్‌టిఐ ద్వారా బయటపడ్డ నిజం**

**తిరువనంతపురం, జూలలై7( వెలుతురు):**
పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు-గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు-గా గుర్తించారు. పాకిస్థాన్ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగినట్లుగా కనిపెట్టారు. అంతేకాకుండా వాళ్ల మద్దతుతో మూడు సార్లు పాకిస్థాన్‌ను కూడా చుట్టివచ్చింది. అక్కడ ప్రత్యేక ఏర్పాటు- కూడా చేశారు. ఇక తాజాగా ఆమెకు సంబంధించిన వార్త కలకలం రేపుతోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేరళ ప్రభుత్వం 41 మంది ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించుకుంది. అందులో జ్యోతి మల్హోత్రాను కూడా ఎంపిక చేసి ఆమెకు ట్రావెల్, భోజన వసతులు కల్పించింది. వీడియోలు తీసుకునేందుకు ఆమెకు ప్రత్యేక మనుషులను కూడా ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ వ్యవహారంపై రచ్చ రేపుతోంది. ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. పరిశీలన లేకుండా ఒక విదేశీ గూఢచారిని ఎలా నియమించుకుంటారని ఆరోపించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలపై కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ స్పందించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు- జ్యోతిని కూడా ఆహ్వానించినట్లు- చెప్పారు. ఇది కేరళ పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే చేసిన ప్రయత్నమన్నారు. మంచి ఉద్దేశంతో చేసిన కార్యక్రమమని.. కానీ ఆమె గూఢచారి అని ముందుగా తెలుసుకోవడం ఎవరికీ సాధ్యపడదన్నారు.జ్యోతి మల్హోత్రా... కేరళలో కొచ్చి, కన్నూర్, కోజికోడ్, అలప్పుజ, మున్నార్, తిరువనంతపురం ప్రాంతాలను సందర్శించింది. ఈ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్‌తో పాటు- పలు సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫారాల్లో షేర్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే నెలలో ఆమెను అరెస్టు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌ను సందర్శించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.

## 91 గ్రామాలకు సోలార్ వెలుగులు



**హైదరాబాద్, జూలై 7, ( వెలుతురు)**

తెలంగాణలో 81 గ్రామాలను రూ. 1,273 కోట్లతో సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలుగా మార్చేందుకు రెడ్కో టెండర్లు పిలిచింది. ఇందులో రూ. 400 కోట్లు కేంద్రం, రూ. 873 కోట్లు రాష్ట్రం భరిస్తాయి. 16,840 వ్యవసాయ బోర్లు, 40,349 ఇళ్లకు సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తారు. రైతులు మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి యూనిట్‌కు రూ. 3.13 ఆదాయం పొందవచ్చు. ఈ పథకం విజయవంతమైతే.. గ్రామాల్లో కరెంట్ బిల్లుల భారం పూర్తిగా తగ్గుతుంది.తెలంగాణ వ్యాప్తంగా 81 గ్రామాలను సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలకు మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇళ్ల పైకప్పులు, వ్యవసాయ బోర్లకు, ఇతర విద్యుత్ కనెక్షన్లన్నింటికీ సౌరశక్తిని వినియోగించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు రూ. 1,273 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ కింద సౌర ఫలకాల ఏర్పాటుకు రెడ్కో టెండర్లను ఆహ్వానించింది. మొత్తం వ్యయంలో రూ. 400 కోట్లను కేంద్ర నూతన ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ రాయితీగా అందించనుంది. మిగిలిన రూ. 873 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. జూలై 24లోగా టెండర్లను దాఖలు చేయాలని రెడ్కో సూచించింది.ఈ 81 గ్రామాల్లో 16,840 వ్యవసాయ బోర్లు ఉన్నాయి. ఒక్కో బోరుకు 7.5 కిలోవాట్ల స్థాపిత సామర్థ్యం గల సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి అయిన కరెంటును బోరుకు వాడుకున్న తర్వాత మిగిలింది సాధారణ గ్రిడ్‌కు సరఫరా అవుతుంది. ఈ విధంగా సరఫరా చేసిన విద్యుత్‌కు గాను బోరు యజమానికి యూనిట్‌కు రూ. 3.13 చొప్పున డిస్కంలు చెల్లిస్తాయి. దీనివల్ల రైతలకు పంటల సాగుతో పాటు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత అంచనాల ప్రకారం 7.5 కిలోవాట్ల సామర్థ్యంతో ఫలకాలను ఏర్పాటు చేయడానికి దాదాపు రూ. 4.50 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఇందులో 30 శాతం కేంద్రం రాయితీగా ఇస్తుంది. మిగిలిన సొమ్మునంతా రైతుల తరఫున ఈ 81 గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా సౌర కంపెనీలకు చెల్లిస్తుంది. ఇది రైతులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ గ్రామాల్లో ఉన్న 40,349 ఇళ్లపై ఒక్కోదానికి 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకాలను ఏర్పాటు చేయాలని రెడ్కో మరో టెండర్ పిలిచింది. మొత్తం 80,698 కిలోవాట్ల స్థాపిత సామర్థ్యంతో ఈ ఫలకాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.వ్యవసాయ బోర్లు (126.30 మెగావాట్లు), గృహాలు (80.69 మెగావాట్లు) కలిపి మొత్తం 206.99 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సౌర ఫలకాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకానికి మొత్తం రూ. 1,273 కోట్లు కేటాయించినందున, సగటున ఒక మెగావాట్‌కు రూ. 6.15 కోట్లు వెచ్చించనున్నారు. భూమి అందుబాటులో ఉంటే మెగావాట్‌కు రూ. 4 కోట్లలోపే ఖర్చవుతుందని రెడ్కో అంచనా వేస్తున్నప్పటికీ, ఈ గ్రామాల్లో భూసేకరణ లేకుండా బోర్ల వద్ద, ఇళ్లపై సౌరవిద్యుత్ ఏర్పాటుకు ఈ వ్యయం చేయనున్నారు.ఈ పైలట్ పథకం ఈ 81 గ్రామాల్లో విజయవంతమైతే, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని గ్రామాల్లో సౌరవిద్యుత్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. కాగా, ఈ సౌర విద్యుత్ అందుబాటులోకి వస్తే ఈ గ్రామాల్లో కరెంట్ బిల్లులు చెల్లించాల్సిన పనిలేదు. ఇప్పటికే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండగా..ఇకపై దాని అవసరం కూడా ఉండకపోవచ్చు.

## పల్లెలకు ఇంటర్నెట్ సేవలు



**హైదరాబాద్, జూలై 7, ( వెలుతురు)**

తెలంగాణ ప్రభుత్వం టి-ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని కోటి ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ విజ్ఞానాన్ని పొందుతున్నారని AI సంబంధిత సంస్థ 'పెర్‌ప్లెక్సిటీ' సహ-వ్యవస్థాపకుడు, CEO అరవింద్ శ్రీనివాస్ ఇటీవల 'ఎక్స్'లో ప్రశంసించారు. వాయిస్ మోడ్ ద్వారా రీసెర్చ్ అసిస్టెంట్‌ను ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పాఠ్యపుస్తకాలకు మించిన విజ్ఞానాన్ని విద్యార్థులు పొందుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి అరవింద్ శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారుఅరవింద్ శ్రీనివాస్ ప్రశంసలకు స్పందిస్తూ,.. మంత్రి శ్రీధర్‌బాబు కూడా 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలిపారు. గత ఆగస్టులో తాను అరవింద్ శ్రీనివాస్‌ను కలిసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధ (AI)కి ఇస్తున్న ప్రాధాన్యాన్ని, టి-ఫైబర్ ద్వారా మారుమూల పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని వివరించినట్లు గుర్తు చేశారు. 'మా ప్రభుత్వ కృషి వల్ల అడవి శ్రీరామపూర్ వంటి ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా 'పెర్‌ప్లెక్సిటీ AI' వంటి సిలికాన్ వ్యాలీ-గ్రేడ్ టెక్నాలజీలను యాక్సెస్ చేయగలుగుతున్నారు. డిజిటలీకరణలో గ్రామీణ-పట్టణ అంతరాన్ని తగ్గించడానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మా పురోగతిని వేగవంతం చేయడంలో మాతో కలిసి పనిచేయాలని ఆహ్వానిస్తున్నా.' అని శ్రీధర్ బాబు వెల్లడించారు.టి-ఫైబర్ (తెలంగాణ ఫైబర్ గ్రిడ్) ప్రాజెక్ట్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యాపార సంస్థలకు, విద్యాసంస్థలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ఆన్‌లైన్ విద్య, రిమోట్ లెర్నింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. విద్యార్థులు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని పొందగలరు. టెలిమెడిసిన్ సేవలు అందుబాటులోకి వచ్చి, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయి. చిన్న వ్యాపారాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి అవకాశం లభిస్తుంది. ఈ-గవర్నెన్స్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

## మంగళగిరి ఎయిమ్స్‌లో ఆధునిక సేవలు

**మంగళగిరి జూలై 7, ( వెలుతురు)**

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏఐఐఎంఎస్-ఎయిమ్స్) కార్డియాలజీ విభాగంలో కొత్త సేవలు ప్రారంభమయ్యాయి. 7వ తరం బై-ప్లేన్ క్యాత్ ల్యాబ్, ట్రెడ్ మిల్ టెస్ట్(టీఎంసీ)మెషిన్‌ను ఈరోజు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ప్రారంభించారు. ఈ అధునాతన వ్యవస్థ తమ సంస్థను గుండె సంరక్షణలో ముందంజలో ఉంచుతుందని ఈడీ అండ్ సీఈఓ ప్రొఫెసర్ అహంతేమ్ శాంతా సింగ్ చెప్పారు. ఇది రోగుల భద్రత, ఖచ్చితత్వం, ఫలితాలను మెరుగుపరుస్తూ ప్రపంచ స్థాయి రోగ నిర్ధారణ, ఇంటర్వెన్షనల్ సేవలను అందించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు.

# గులాబీ నేతల సైలెంట్ ఎందుకు..

**కరీంనగర్, జూలై 7, ( వెలుతురు)**



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది కరీంనగర్ జిల్లానే.. అంతేకాకుండా గులాబీ పార్టీకి ఆజిల్లానే ఊపిరి పోసింది.. అప్పుడు తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు.. అధికారంలోకి రావడంలో కరీంనగర్ జిల్లానే అండగా నిలిచింది.. అలాంటి జిల్లాలో బిఆర్ఎస్ నేతలు కొంతకాలంగా పూర్తిగా సైలెంటై పోయారు. కీలక నేతలంతా హైదరాబాద్‌లోనే మకాం వేస్తున్నారు. ఒక్కటి.. రెండు కార్యక్రమాలు చేసి.. చేతులు దులుపుకుని వెళ్లి పోతుండటంతో గులబీ శ్రేణులకు దిశానిర్ధేశం లేకుండా పోయిందంట. బీఆర్ఎస్‌కు కంచుకోటగా నలిచిన కరీంనగర్ జిల్లా. గతంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ పార్టీకి కంచుకోట.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు.. అక్కడ ఆ పార్టీ పట్టు నిలుపుకుంటూ వచ్చింది. అన్ని ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ ఖాతాలో పడ్డాయి. 2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గాలిలో..13 స్థానాలకు గాను 5 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. మిగతా నియోజకవర్గాల్లో కూడా గట్టి పోటీ ఇచ్చింది. సహజంగా కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత తొలి 6 నెలలు ప్రతిపక్షాలు సైలెంట్‌గా ఉంటాయి. 16 నెలలు గడుస్తున్నా కనపించని బీఆర్ఎస్ దూకుడు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా.. బీఆర్ఎస్ దూకుడు మాత్రం కనబడటం లేదు. ఇప్పటికీ కరీంనగర్ జిల్లాలో గులాబీ పార్టీ క్యాడర్ బలంగానే ఉంది.. హుజురాబాద్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి ఒక్కరే కాస్తా దూకుడుగా వెళ్తున్నారు. మిగితా నేతలంతా.. ఏదైనా పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమం ఉన్నప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు. కేటిఆర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేస్తున్నారు. మిగితా సమయాల్లో చడీ చప్పుడు చేయడం లేదు. మాజీ ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కోరుకంటి చందర్. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులంతా సైలెంటయ్యారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎంఎల్ఎ పుట్ట మధు, రామగుండం మాజీ ఎంఎల్ఎ కోరుకంటి చందర్, మానకొండూరు మాజీ ఎంఎల్ఎ రసమయి బాలకిషన్, హుస్నాబాద్ మాజీ ఎంఎల్ఎ సతీష్ బాబు తదితర నేతలు పూర్తిగా దూకుడు తగ్గించారు. గెలిచిన ఎంఎల్ఎలు మాత్రం అప్పుడప్పుడు ప్రెస్ మీట్ పెడుతూ ఉన్నామంటే ఉన్నాం అనిపించుకుంటున్నారు. సైలెంట్ అయిన మాజీ మంత్రి గంగుల కమలాకర్. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడ మాత్రం అందుకు తగ్గట్టుగా సమావేశాలు జరగడం లేదు. క్యాడర్ను ఏ మాత్రం సమయత్తం చేయడం లేదు. మెజారిటీ నేతలు అంతా హైదరాబాద్లో ఉంటున్నారు. పార్టీ ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే మాత్రం నియోజకవర్గాలకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించి వెళ్తున్నారు. ఎప్పుడు దూకుడుగా ఉండే మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సైలెంట్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. సమయం చూసి దూకుడు పెంచుతారంట. గతంలో తరచూ పార్టీ సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు.. ఇప్పుడు ఆరు నెలల నుంచీ ఒక్క సమావేశం కూడా నిర్వహించ లేదు. ప్రధాన పార్టీ బీఆర్ఎస్ సైలెంట్గా ఉండటంతో.. కాంగ్రెస్‌తో పాటు బిజెపి ఆ జిల్లాలో బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే తాము సమయం చూసి దూకుడు పెంచుతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి కాంగ్రెస్‌కి గుణపాఠం చెబుతామని క్యాడర్‌కి భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారంట. అదేమంటే ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు రావడం లేదని అంటున్నారంట. మరి గులాబీ నేతలు యాక్టివ్ అయ్యేది ఎప్పుడో కాని అప్పటికి ఆ పార్టీ క్యాడర్ చెల్లచెదురు అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది. మొత్తమ్మీద జిల్లా బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ పగ్గాలు చేజారక మౌనముద్ర దాలుస్తుండటం .. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమవ్వడం, తమ నేతలు అడ్రస్ లేకుండా పోవడంతో జిల్లా పార్టీ శ్రేణులు ఏ చిన్న పని వచ్చినా దిక్కులు చూడాల్సి వస్తోందంట.

# ఎమ్మెల్యే పదవికి రాజాసింగ్ రాజీనామా...


**హైదరాబాద్, జూలై 7, ( వెలుతురు)**



తెలంగాణలో ఇప్పటికే జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక అనివార్యం కావడంతో అన్ని పార్టీలూ అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తున్నాయి. గెలుపు గుర్రాలను బరిలోకి దింపి సత్తా చాటాలన్న వ్యూహాలు, ప్రణాళికలలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే ఆయా పార్టీలలో ఆశావహులు తమతమ ప్రయత్నాలు షురూ చేసేశారు. అయితే జూబ్లీహిల్స్ కు మాత్రమే కాదు.. రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక అనివార్యమన్న పరిస్థితులు నెలకొన్నాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయకపోయినప్పటికీ.. ఉప ఎన్నిక తప్పని పరిస్థితి ఏర్పడే అవకాశాలే మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఇందుకు కారణం రాజసింగ్ తీరు పట్ల బీజేపీ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంగా ఉందని.. ఆయనపై అనర్హత వేటు వేయాలని నేడో, రేపో బీజేపీ అసెంబ్లీ స్పీకర్ ను కోరే అవకాశాలున్నాయనీ అంటున్నారు. తెలంగాణ బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటికే రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖరాయాలన్న నిర్ణయం జరిగిపోయింది. మొదటి నుంచీ రాజాసింగ్ వ్యవహార శైలిపై బీజేపీ అధినాయకత్వం ఆగ్రహంగానే ఉందంటున్నారు. పార్టీ లైన్ దాటి వ్యాఖ్యలు చేయడం, ఏకంగా పార్టీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలతో పార్టీ హైకమాండ్ ఆయనపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నది. పార్టీ చర్యలు తీసుకునేలోగానే ఆయన ఏకంగా పార్టీకి రాజీనామా చేసేసి.. కావాలంటే తనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖ రాసుకోండి అని సవాల్ కూడా చేశారు. దీంతో ఇంకెంత మాత్రం ఉపేక్షించకుండా రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరుతూ లేఖ రాయాలన్న నిర్ణయానికి బీజేపీ వచ్చేసిందంటున్నారు. అందుకే ఆయన రాజీనామాను ఆమోదించి, ఆ వెంటనే ఎమ్మెల్యేగా ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరాలని బీజేపీ భావిస్తోంది. ఇదే జరిగితే.. గోషామహల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక అనివార్యమౌతుంది. అయితే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని కోరిన వెంటనే అందుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని భావించలేం. ఒక వేళ స్పీకర్ బీజేపీ కోరిన మేరకు రాజాసింగ్ పై అనర్హత వేటు వేస్తే కనుక జూబ్లీహిల్స్ తో పాటే.. గోషామహల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలున్నాయి.ఇది జరగాలంటే.. జూబ్లీహిల్స్ బై పోల్ షెడ్యూల్ విడుదలయ్యే లోగా బీజేపీ రాజాసింగ్ రాజీనామాను ఆమోదించి, స్పీకర్ ను అనర్హత వేటు వేయాలంటూ లేఖ రాయాల్సి ఉంటుంది. ఆ లేఖకు స్పీకర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

## వాటర్ వార్...

**హైదరాబాద్, జూలై 7, ( వెలుతురు)**



తెలంగాణలో డైవర్షన్ రాజకీయాలు నడుస్తున్నాయా? అధికార పార్టీ లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందా? రోజుకో అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల అటెక్షన్‌ను తనవైపు డైవర్ట్ చేస్తోందా? బీజేపీని కార్నర్ చేసేందుకు బీఆర్ఎస్ వేసిన ఎత్తుగడా? అవుననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. అసలు ఏం జరుగుతోంది? శనివారం కేటీఆర్.. ఆదివారం హరీష్‌రావు.. అధికార పార్టీ నేతలు లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్. రేవంత్ సర్కార్‌ని ఇరుకున పెట్టేందుకు రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తున్నారు ఆ పార్టీ నేతలు. పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందన్నది ఎమ్మెల్యే హరీష్‌రావు మాట. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ గట్టిగానే కౌంటరిచ్చారు. ప్రతీ ఏడాది జులై చివర్లో లేకుంటే ఆగస్టు మొదటి వారంలో కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి పంటలకు నీరందిస్తామని తెలిపారు. ఈసారి అదే విధానం అమలు చేస్తామని, ఈ విషయంలో రైతులు సందేహించాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ హరీశ్‌రావు పదే పదే మాట్లాడటాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి బీఆర్ఎస్.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ రైతులను మోసం చేయాలని చూస్తోందన్నారు. బీఆర్ఎస్ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందన్నారు.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి సదరు మంత్రి ఉత్తమ్. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదారిలో పోసిన విషయం మరిచిపోయారా? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గరి కన్నెపల్లి పంప్ హౌజ్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి తర్వాత అన్నారం, సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆ మూడు బ్యారేజీలను తప్పుడు సాంకేతిక టెక్నాలజీతో గత ప్రభుత్వం నిర్మించిందని, ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంతకీ బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ఏమన్నారు? కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీరు తీసుకునే స్థాయి కంటే రెండున్నర మీటర్ల ఎక్కువ ఎత్తులో నీళ్లు ఉన్నాయన్నారు. అయినా మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడిగడ్డ సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీళ్లు తీసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. సాగునీటి కోసం రైతులు అల్లాడు తుంటే, ప్రభుత్వం ఈ విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. రైతులను ఆదుకోవడానికి తక్షణమే పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం ప్రారంభిస్తుందా లేకుంటే తాము వెళ్లి ఆన్ చేస్తామని నిలదీశారు. అన్ని జిల్లాల నుంచి లక్షలాది మంది రైతులతో పంప్‌హౌస్‌కి మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు హరీష్‌రావు.

## కొత్త ఆటోలపై కీలక రూల్స్, మాఫియాకు చెక్!

**హైదరాబాద్, జూలై 7, ( వెలుతురు)**



హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్. కొత్త ఆటోల కొనుగోలుపై ఆంక్షలను ఇటీవల ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు మరిన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. మాఫియాకు అడ్డుకట్టవేసేలా కీలక నిర్ణయం తీసుకుంది. సిండికేట్‌లకు అవకాశం లేకుండా రూల్స్ ఫ్రేమ్ చేసింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. అవుటర్ రింగ్‌రోడ్ పరిధిలోపు ఉన్న వాళ్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.ఈ మధ్యనే ప్రభఉత్వం 65 వేల ఆటో పర్మిట్‌లకు ఓకే చెప్పింది ప్రభుత్వం. ఇందులో ఎలక్ట్రిక్ ఆటోలు 20 వేలు ఉంటే 10 వేల ఎల్పీజీ, మరో 10 వేలు సీఎన్‌జీ పర్మిట్‌లు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న ఎల్పీజీ, డీజిల్, పెట్రోల్ ఆటోలకు మార్పులు చేర్పులు చేసుకొని ఎలక్ట్రిక్‌గా మార్చుకునే వెసులుబాటు కల్పించింది. ఈ పర్మిట్‌లు ఎవరికి ఇవ్వాలనే అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జీవో 263కి అనుగుణంగా ఈ రూల్స్‌ను రూపొందించారు. హైదరాబాద్‌లో పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఆదివారం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది రవాణాశాఖ. తెలంగాణలోని ఏ డీలర్ వద్దైనా సరే ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. అయితే హైదరాబాద్‌లో ఆ ఆటో తిప్పాలనుకునే వారు మాత్రమ లోకల్‌గా డ్రైవింగ్ లైసెన్స్, ఓఆర్ఆర్‌లోపు అడ్రెస్ ప్రూఫ్ ఉండాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్టు కచ్చితంగా ప్రూఫ్‌లు ఇవ్వాలి. కొనుగోలుదారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత పూర్తిగా డీలర్లకే విడిచిపెట్టారు. వాహనం కొనుగోలు చేసినప్పుడు సదరు వ్యక్తి ఆటో లేదా కారు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, పుట్టిన తేదీ, ఔటర్ పరిధిలో ఉంటున్నట్టు రెండు అడ్రస్ డాక్యుమెంట్స్ ఇవ్వాలి. ఆ తర్వాత వాహనం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతోంది. వాహనం కొనుగోలుదారు ఇచ్చిన వివరాలు సరిగా ఉంటే ప్రక్రియను ప్రారంభించి వాటిని సదరు డీలర్లు సీఎఫ్ఎస్‌టీ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంటర్ చేయాలి. ఆ వివరాలను ఆర్టీఏ అధికారులు పరిశీలిస్తారు. 24 గంటల్లోనే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి ఇచ్చిన వివరాలు సరైనో కావో నిర్ధారించుకున్న తర్వాతే వాహనం కొనుగోలు ప్రక్రియ ముందుకెళ్తుంది. ఒకసారి ఆర్టీఏ అధికారులు సదరు వ్యక్తి వివరాలు నిర్ధారించిన తర్వాత డ్రైవర్లు వాహనం కొనుగోలు చేయాలి. ఈ కొనుగోలు కూడా 60 రోజుల్లో పూర్తి చేయాలి. ఆర్టీఏ అధికారుల నుంచి అనుమతులు వచ్చిన 60రోజులు అంటే రెండు నెలలోపు ఆటో కొనుగోలు చేయకుంటే ఆ అనుమతులు ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. పర్మిట్లకు ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే పాత ఆటో పర్మిట్ ఉందని దాని స్థానంలో కొత్త ఆటో కొనేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఈ పర్మిట్‌ల ప్రక్రియ సజావుగా సాగేందుకు కొత్త సాఫ్ట్‌వేర్ క్రియేట్ చేశారు. ఆటో కొనుగోలు చేయాలనుకునే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ అడ్రెస్‌తోపాటు మరో అడ్రెస్ ప్రూఫ్ ఏదైనా చూపించాలి. ఇలా చూపించి పర్మిషన్ తీసుకున్న వ్యక్తులకు ఒకరికి ఒక ఆటో పర్మిషన్ మాత్రమే ఇస్తారు. గతంలో ఆ వ్యక్తి పేరుపై ఆటో రిక్షాలు ఉంటే మాత్రం అనర్హులుగా ప్రకటిస్తారు. తన పేరు మీద ఎలాంటి ఆటో పర్మిషన్ లేదని అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. నిరుపేదలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయంతో ఎక్కువ మంది లబ్ధిపొందాలని ప్రభుత్వం చూస్తోంది. ముందుగా వచ్చిన వాళ్లకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. డీలర్లు కూడా ఆర్టీఏ అనుమతులు వచ్చిన వారికే ఆటోలు అమ్మాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి. ప్రాసెసింగ్ పేరుతో , ఇతర సర్వీసుల పేరుతో డబ్బులు వసూలు చేయడం నేరం అవుతుంది. బ్లాక్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఒక్క ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని రవాణా శాఖ హెచ్చరించింది. పర్మిట్‌లను తమ గుప్పెట్లో పెట్టుకుంటున్న ఫైనాన్షియర్‌లు కాసులు దండుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన విధానంతో కొంత వరకు మార్పు వచ్చే అవకాశం ఉందని ఆటో డ్రైవర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఉన్న పర్మిట్‌లు చూపించే కొత్త ఆటోలు కొనుగోలు చేస్తున్నారు. దీనికి కూడా ప్రభుత్వం నో చెప్పడం అక్రమ వ్యాపారనికి అడ్డుకట్టపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కేరళలో నిఫా వైరస్



**తిరువనంతపురం, జూలై 7, ( వెలుతురు)**

కేరళలో నిపా వైరస్ కలకలం రేపుతోంది. వేగంగా విస్తరిస్తున్న ఈ వైరస్ కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాలలో కరోనా నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. క్వారంటైన్ జోన్లు, మాస్కులు అనివార్యం అయ్యాయి. నిఫా వైరస్ విజృంభణతో కేరళ గజగజలాడుతోంది. మలప్పురం జిల్లా చెట్టియారంగడిలో నిపా వైరస్ కారణంగా 18 ఏళ్ల బాలిక మరణించింది. నిపా కాంటాక్ట్ అనుమానితుల జాబితాలో 345 మంది ఉన్నారని కేరళ ఆరోగ్య శాఖ ప్రకటించింది.మలప్పురం పాలక్కాడ్ కోజికోడ్ లలో హై అలర్ట్ ప్రకటించారు. పాలక్కాడ్ అయితే నిఫా వైరస్ వ్యాప్తి డేంజర్ బెల్స్ మోగిస్తోంది. నిపా వైరస్ సోకిన వ్యక్తి కాంటాక్ట్ అయిన 58 మందిని గుర్తించినట్లు అధికారులు ప్రకటించారు. వ్యాధి సోకిన వ్యక్తి ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలో వార్డులను జిల్లా కలెక్టర్ కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో కఠినమైన ఆంక్షలు విధించారు. బహిరంగ సభలను నిషేధించారు. మెడికల్ స్టోర్స్ మినహా, దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే తెరిచి ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. కంటైన్ మెంట్ జోన్ లలోకి బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించారు.

## మృతి చెందిన ఎస్సై కుటుంబానికి 26 లక్షల సహాయం అందించిన సహచరులు

**నరసాపురం జూలై 7, ( వెలుతురు)**

విధి నిర్వహణలో హైదరాబాద్ వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆలమూరు ఎస్సై అశోక్ కుటుంబాన్ని 2009కి చెందిన ఎస్ఐలు రూ 26 లక్షల చెక్కును అందజేశారు. ఇటీవల సూర్యాపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై అశోక్ , కానిస్టేబుల్ జీవన్ లు మృతి చెందడంతో వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఉభయ రాష్ట్రంలలో 2009 కు చెందిన ఎస్సైలు 2009 ఎస్సైల వెల్ఫేర్ సొసైటీ నుండి ఫండ్ కలెక్ట్ చేసి ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో అశోక్ కుటుంబ సభ్యులకు రూ 26 లక్షలు చెక్కును కానిస్టేబుల్ కుటుంబానికి రూ 5 లక్షలు అందజేశారు ఈ సందర్భంగా 2009కి చెందిన సిఐ మాట్లాడుతూ తమ సహచరుడు రోడ్డు ప్రమాదంలో మరణించడం తమకు తీరంలోని తమ కుటుంబంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా బ్యాచ్ సభ్యులందరూ ఆదుకునేందుకు వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి తమకు తోచిన సహాయం చేస్తున్నామని తెలిపారు

# మహేష్ బాబుకు మళ్ళీ నోటీసులు.



**హైదరాబాద్, జూలై 7, ( వెలుతురు)**

సాయి సూర్య డెవలపర్స్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక కమర్షియల్ యాడ్ చేశారు. హీరోలు యాడ్స్ చేయడం మామూలే. అందుకు గాను వాళ్లకు కోట్ల రూపాయల పారితోషికం లభిస్తుంది. యాడ్స్ వల్ల హీరోలకు లాభం అనుకుంటే పొరపాటే. అప్పుడప్పుడు కేసుల్లో కూడా వాళ్ల పేర్లు రావచ్చు. సాయి సూర్య డెవలపర్స్ స్టార్ట్ చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ కోసం మహేష్ చేసిన యాడ్ ఆయన పేరు కేసుల్లో రావడానికి కారణమైంది.సాయి సూర్య డెవలపర్స్, అలాగే సురానా గ్రూప్ కంపెనీలలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి దాంతో ఈడీ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్) విచారణ చేపట్టింది. ఆ కంపెనీ యాడ్ చేసిన మహేష్ బాబును విచారణకు రావాల్సిందిగా ఏప్రిల్ నెలలో నోటీసులు ఇచ్చింది.సాయి సూర్య డెవలపర్స్ రియల్ ఎస్టేట్ వెంచర్ కేసులో తాజాగా రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ నుంచి మహేష్ బాబుకు నోటీసులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా వెంచర్ స్టార్ట్ చేశారని, డబ్బులు కట్టిన వినియోగదారులకు స్థలాలు ఇంకా ఇవ్వలేదని సమాచారం. స్థలాలకు బదులు తాము కట్టిన డబ్బులు వెనక్కి తిరిగి ఇవ్వాలని కస్టమర్లు కోరగా అది కూడా సాయి సూర్య డెవలపర్స్ చేయలేదు దాంతో రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ ను వాళ్ళు ఆశ్రయించారు. ఫిర్యాదులో మహేష్ బాబును మూడో ప్రతివాదిగా పేర్కొన్నారు. యాడ్ చేయడమే అందుకు కారణం.సాయి సూర్య డెవలపర్స్ యాడ్ చేసినందుకు మహేష్ బాబు ఐదు కోట్ల 90 లక్షల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. అందులో మూడున్నర కోట్ల రూపాయలు నగదు రూపంలో, రెండున్నర కోట్ల రూపాయలను ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా తీసుకున్నారట. సినిమాల విషయానికి వస్తే... దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా SSMB29 మహేష్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## అక్రమ సంబంధం అనుమానంతో ఒకరికి కత్తిపోట్లు

**నాగర్ కర్నూలుదజూలై 7, ( వెలుతురు)**

భార్య మీద అనుమానంతో ఓ వ్యక్తిని కత్తితో పొడిచిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. వెల్దండ మండలం రాచూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన చిలకమర్తి బాలసుబ్రమణ్యం అనే వ్యక్తి పై చేసిన కత్తిపోట్ల కలకలం లేపింది.. రాచూరు గ్రామానికి చెందిన మాడుగుల సదా మంత్, భార్య, బంధువు అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో సర్జరీ కోసం చేరారు. భార్య అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఏపీకి చెందిన చిలకమర్తి సుబ్రమణ్యం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ఇద్దరి మధ్య చనువు పెరగడంతో తరచూ కలుసుకు వస్తున్నారు... ఇద్దరి ప్రవర్తన భర్తకు అనుమానం వచ్చింది. దాంతో బాలసుబ్రహ్మణ్యాన్ని గ్రామానికి పిలిపించి ఆమె ఇంట్లోనే ఇద్దరు కలిసి మద్యం సేవించారు. నా భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుంటావా అంటూ అతనిపై దాడి చేసి కత్తితో మూడు పోట్లు పొడిచాడు దాంతో అతను అరుపులు కేకలు పెట్టుకుంటూ తప్పించుకుని కల్వకుర్తి ఆసుపత్రికి చేరాడు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై గురుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విజయ్... విజయం సాధించేనా

**చెన్నై, జూలై 7, ( వెలుతురు)**



రాజకీయాలు, సినిమా ఇండస్ట్రీకి చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. ఏ ఇండస్ట్రీలో అయినా ఒక వెలుగు వెలిగినవారు రాజకీయ రంగ ప్రవేశం చేసి.. తెరపైనే కాకుండా నిజజీవితంలోనూ చక్రం తిప్పిన వాళ్లు ఉన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, కరుణానిధి, జయలలిత రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. అదే సమయంలో చిరంజీవి, రజినీకాంత్, కమల్ హాసన్ వంటి వాళ్లు.. రాజకీయాల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. ఇక జనసేన పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. టీడీపీ, బీజేపీ కూటమిలో ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. ఇప్పుడు తమిళనాట కొత్త పార్టీ పెట్టిన దళపతి విజయ్.. వచ్చే ఏడాది ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడు రాజకీయాలు మొదటి నుంచి సినిమా గ్లామర్‌తో ముడిపడి ఉంటాయి. సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించినవారే.. పాలనలోనూ ప్రజల మన్ననలు పొందినవారు ఉన్నారు. అప్పుడెప్పుడో వచ్చిన ఎంజీఆర్ నుంచి మొదలుపెడితే జయలలిత వరకు.. కరుణానిధి నుంచి కమల్ హాసన్, రజినీకాంత్ వరకు అంతా వెండితెరపై మెప్పించి.. రాజకీయాల్లోకి అడుగుపెట్టినవారే. అయితే వీరిలో అందరూ సక్సెస్ కాకపోయినా కొందరు సీఎం కుర్చీపై కూర్చొని చక్రం తిప్పినవారే. ఇప్పుడు తమిళ రాజకీయాల్లో అడుగుపెట్టిన దళపతి విజయ్ .. పార్టీని పెట్టి వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. తెలుగులో కూడా అప్పట్లో ఎన్టీఆర్ దగ్గరి నుంచి ఇప్పటి పవన్ కళ్యాణ్ వరకు.. పార్టీలను స్థాపించినవాళ్లే. మధ్యలో మెగాస్టార్ చిరంజీవి పార్టీని పెట్టినా.. సీఎం కుర్చీపై కూర్చోకుండానే పార్టీని విలీనం చేశారు. సూపర్ హిట్ అనుకున్న సినిమా బాక్సాఫీస్ వద్ద బద్ధలైనట్లు.. ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో పార్టీలు పెట్టినా.. అవి ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఒంటరిగా ఎన్నికలకు వెళ్తానంటున్న దళపతి విజయ్.. ప్లాన్ ఏ మేరకు సక్సెస్ అవుతుంది తమిళగ వెట్రి కళగం–టీవీకే పార్టీని స్థాపించిన స్టార్ హీరో, దళపతి విజయ్.. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థి విజయ్ అని ఇప్పటికే టీవీకే ప్రకటించింది. ఇక తమిళనాడు రాజకీయాల్లో సినిమా హీరోలు పార్టీలు పెట్టడం, ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. మరోవైపు.. ప్రస్తుత పరిస్థితుల్లో తమిళనాడులో ఉన్న పార్టీలన్నీ ఏదో ఒక పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుని పోటీ చేస్తుండగా.. దళపతి విజయ్ మాత్రం.. టీవీకే ఒంటరిగానే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతుందని సంచలన ప్రకటన చేయడంతో తమిళ రాజకీయాలు హీటెక్కాయి. రాజకీయాల్లోకి వస్తా అని జాప్యం చేయకుండా.. ప్రకటించిన తర్వాత వేగంగా అందుకు ప్లాన్లు సిద్ధం చేసుకున్నారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్టీని పెట్టిన విజయ్.. తమ టార్గెట్ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే అనే పక్కా క్లారిటీతో ముందుకెళ్తున్నారు. ఇక ముఖ్యమంత్రి అభ్యర్థిగా తానే ఉంటానని స్పష్టం చేయడంతో ఫ్యాన్స్‌లో మరింత జోష్ నెలకొంది. ఇక విజయ్‌కి మరీ ముఖ్యంగా యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. విజయ్‌కి యువతలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఇదే దళపతికి అతి పెద్ద దళం. మరోవైపు.. తన సినిమాల్లో తరచుగా అవినీతి, సామాజిక అసమానతలు వంటి అంశాలపై విజయ్ దృష్టి సారించాడు. దీంతో సాధారణ ప్రజలకు చేరువయ్యే అవకాశం లభించింది. పార్టీ స్థాపించిన తర్వాత.. విజయ్ తన అభిమాన సంఘాలను రాజకీయ పార్టీ యూనిట్లుగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బలహీనమైన సంస్థాగత నిర్మాణంతో కాకుండా.. ముందుగానే బలంగా పార్టీని నిర్మించుకునే ప్రయత్నంలో మునిగిపోయారు.తమిళ రాజకీయాల్లో ఒంటరిగా పోరాటం చేస్తానని ప్రకటించిన విజయ్ దళపతికి అన్ని వైపుల నుంచి గట్టిపోటీ నెలకొననుంది. అటు అధికార డీఎంకేతోపాటు.. అన్నాడీఎంకేతో కూడా టీవీకేకు ప్రత్యర్థిగా ఉంది. సుదీర్ఘ కాలంగా తమిళనాడు రాజకీయాల్లో కేవలం డీఎంకే, అన్నాడీఎంకేల మధ్యే ద్విముఖ పోరు ఉంది. ఈ రెండు పార్టీలకు మాత్రమే క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాలు.. దీర్ఘకాలిక రాజకీయ చరిత్ర, నిధులు ఉన్నాయి. వీటిని ఎదుర్కోవడం దళపతి విజయ్‌కి అతి పెద్ద సవాల్. ఇక తమిళనాడు రాజకీయాలు కేవలం సినీ గ్లామర్‌తోనే గట్టెక్కలేవు అనే విషయాన్ని ఇప్పటికే రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి వారి అనుభవాలు చెబుతున్నాయి. ప్రజల సమస్యలను ఎంతవరకు విజయ్ అర్థం చేసుకుంటాడు.. వాటికి ఎంత సమర్థవంతమైన పరిష్కారాలు చూపుతాడు అనేది తమిళులను నమ్మించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యక్ష రాజకీయ అనుభవం లేకపోవడం విజయ్‌కు ఒక పెద్ద ఎదురుదెబ్బ. పార్టీ సైద్ధాంతిక వైఖరి, విధానాలపై విజయ్ ఎంత స్పష్టత ఇస్తాడు అనేది కూడా కీలకం కానుంది.సినీ నటుడిగా తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఎంజీఆర్.. డీఎంకే పార్టీ నుంచి బయటకొచ్చి అన్నాడీఎంకే ( పార్టీని స్థాపించారు. పేద ప్రజల హృదయాలను గెలుచుకుని.. మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన తుదిశ్వాస వరకు అసెంబ్లీలో మెజారిటీని నిలబెట్టుకున్నారు. ఎంజీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు తోడు.. ఆయనకు ఉన్న సినిమా ఇమేజ్ ఆయనను సీఎం కుర్చీలో కూర్చోబెట్టింది. ఎంజీఆర్‌ను ఒక దేవుడిలా ఆరాధించిన తమిళ తంబీలు.. ఆయన చనిపోయిన తర్వాత కూడా అన్నాడీఎంకే వెంటనే ఉన్నారు.ఎంజీఆర్ శిష్యురాలిగా, సినీ హీరోయిన్‌గా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జయలలిత.. పురట్చి తలైవిగా ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ మరణం తర్వాత అన్నాడీఎంకేను సమర్థవంతంగా నడిపి.. ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత.. తమిళ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, కేసులు, అవమానాలు ఎదురైనా.. ధైర్యంగా నిలిచిన పురట్చి తలైవి.. తాను మరణించే వరకు కూడా తిరుగులేని నాయకురాలిగా కొనసాగారు.డీఎంకే అధినేతగా, రచయితగా, సినీ రంగంతో బలమైన సంబంధాలు కలిగి ఉన్న కరుణానిధి.. ఐదుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన వాక్చాతుర్యం, రచనా నైపుణ్యంతో కరుణానిధి తమిళ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తాను మరణించేవరకు కూడా తమిళ రాజకీయాల్లో చక్రం తిప్పారు. కరుణానిధి తర్వాత ఆయన కుమారుడు ఎంకే స్టాలిన్ ప్రస్తుతం సీఎంగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే ఎంకే స్టాలిన్ కుమారుడు, సినీ హీరో ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి.. ప్రస్తుతం తమిళనాడు డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు.తమిళ రాజకీయాల్లోకి వచ్చి కొత్తగా పార్టీని పెట్టి.. అంతగా సక్సెస్ కాని హీరోలు కూడా ఉన్నారు. రజినీకాంత్, కమల్ హాసన్, కెప్టెన్ విజయ్‌కాంత్ లాంటి వాళు సినీ గ్లామర్ నుంచి రాజకీయాల్లోకి వచ్చినా.. దాన్ని అందిపుచ్చుకోలేకపోయారు. రజినీకాంత్, కమల్ హాసన్‌లకు తమిళ ప్రజల్లో అపారమైన ఫ్యాన్ బేస్ ఉన్నప్పటికీ.. రాజకీయాల్లో వారు ఆశించిన విజయం సాధించలేకపోయారు. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) అనే పార్టీని స్థాపించిన కెప్టెన్ విజయ్‌కాంత్.. రాజకీయాల్లో కెప్టెన్‌గా నిలవలేకపోయారు. అనారోగ్య కారణాలతో 2023లో కెప్టెన్ మరణంతో ఆ పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయింది.గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాల్లోకి వస్తారని అభిమానులను ఉత్సాహంలో ఉంచిన రజినీకాంత్.. 2020 డిసెంబర్‌లో తాను పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. అయితే అనారోగ్య కారణాలు, ఆధ్యాత్మికత పేరుతో కేవలం నెల రోజుల్లోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని రాజకీయాల్లోకి రావడం లేదని చెప్పడం.. తలైవా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. రాజకీయాలకు సంబంధించి రజినీకాంత్ క్లారిటీగా లేకపోవడం, ఆయన ఆలస్యంగా నిర్ణయం తీసుకోవడం, పార్టీ విధివిధానాలపై స్పష్టత లేకపోవడం, చివరి నిమిషంలో వెనకడుగు వేయడం వంటివి రజినీకాంత్‌కు ప్రతికూలంగా మారాయి.రజినీకాంత్ కంటే ముందుగానే తమిళ రాజకీయాల్లోకి కమల్ హాసన్ అడుగుపెట్టారు. 2018లో మక్కల్ నీది మయ్యం పేరుతో ఒక పార్టీని స్థాపించారు. 2019 లోక్‌సభ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కమల్ హాసన్ పార్టీ పోటీ చేసి.. ఎక్కడా కనీసం ప్రభావం చూపలేకపోయింది. చివరికి కమల్ హాసన్ కూడా ఓటమి పాలు కావడం ఎంఎన్ఎమ్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. విశ్వనటుడుగా కమల్ హాసన్‌కు వ్యక్తిగతంగా మంచి ఇమేజ్ ఉన్నప్పటికీ.. పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం, స్పష్టమైన రాజకీయ సిద్ధాంతం ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం, సినీ గ్లామర్‌ను ఓట్లుగా మలుచుకోవడంలో విఫలం కావడం వంటివి కమల్ హాసన్‌కు అడ్డంకులుగా నిలిచాయి. ఈ క్రమంలోనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు ప్రకటించిన మక్కల్ నీది మయ్యం.. డీఎంకే పార్టీకి మద్దతు తెలిపింది. దీనికి ప్రతిఫలంగా ఇటీవల డీఎంకే పార్టీ.. కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసింది.తమిళ రాజకీయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలుగులో కూడా సినిమా హీరోలు పార్టీలు పెట్టిన చరిత్ర కనిపిస్తోంది. అప్పట్లో ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీని స్థాపించి అఖండ విజయంతో సీఎం కుర్చీని దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇదే స్ఫూర్తితో మెగాస్టార్ చిరంజీవి 2008 అసెంబ్లీ ఎన్నికల ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించినా.. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హవాలో కొట్టుకుపోయారు. ఆ తర్వాత పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్రమంత్రి కుర్చీతో సరిపెట్టుకున్నారు. ఆ తర్వాత 2014 ఎన్నికలకు ముందు జనసేన పార్టీని స్థాపించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఆ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కూటమికి మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఈ 3 పార్టీలు విడిపోయినా.. మళ్లీ 2024 ఎన్నికలకు కలిసి పోటీ చేసి.. ఘన విజయాన్ని సాధించాయి. దీంతో పవన్ కళ్యాణ్‌కు.. డిప్యూటీ సీఎం కుర్చీ దక్కింది.ఇక తమిళనాడు, తెలుగు రాజకీయాల్లో హీరోల సక్సెస్, ఫెయిల్యూర్ చూసిన తర్వాత 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు విజయ్ దళపతి.. ఏ స్థాయిలో ప్రభావం చూపుతాడు అనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ ఎన్నికలే దళపతి విజయ్‌కి.. రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి లాగా రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని విజయ్ లిఖిస్తారా.. లేక రజినీకాంత్, కమల్ హాసన్ మాదిరిగా వెనకబడతారా అనేది వేచి చూడాల్సి ఉంది.

## నిర్మలమ్మకు పార్టీ పగ్గాలేనా...

**చెన్నై, జూలై 7, ( వెలుతురు)**



ఉభయ తెలుగు రాష్ట్రాలు సహా, చాలావరకు రాష్ట్రాల్లో, పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలను పూర్తి చేసుకున్న బీజేపీ, పార్టీ జాతీయ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియను పూర్తి చేసేందుకు సమాయత్తమవుతోంది. ఈనెల 21 న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే, బీజేపీ జాతీయ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని, బీజేపీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపధ్యంలో వచ్చే వారం పది రోజుల్లో, ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుడు ఎవరో తేలిపోతుందని, బీజేపీ వర్గాల విశ్వసనీయ సమాచారం. అయితే, ఈసారి బీజేపీ జతేఅయ్ అధ్యక్షుని ఎన్నికలో బిగ్ ట్విస్ట్' ఉంటుందని అంటున్నారు. బీజేపే జాతీయ అధ్యక్ష పదవి దక్షణాది రాష్ట్రాలకు, అందునా మహిళా నాయకురాలికి దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారంగా,మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే, అధ్యక్ష రేసులో, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్'తో పాటుగా,ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి,తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్‌ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే దక్షణాది మహిళకు అధ్యక్ష పీఠం అప్పగించాలనే నిర్ణయంలో మార్పు లేకుంటే నిర్మలా సీతారామన్'కు బీజేపీ తొలి మహిళా అధ్యక్షురాలు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. నిజానికి, గత ఏప్రిల్'లోనే నిర్మలా సీతారామన్ పేరు తెరపైకొచ్చింది. కాగా ఇప్పుడు తాజాగా, కొద్దిరోజుల క్రితం జేపీ నడ్డా, బీఎల్ సంతోష్‌తో నిర్మలా సీతారామన్ భేటీ అయిన నేపధ్యంలో ఆమె పేరు మరో మారు తెరపైకి వచ్చింది.అదలా ఉంటే, ఇంచుమించుగా 45 ఏళ్ల పార్టీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, పార్టీ అధ్యక్ష బాధ్యతలు మహిళ అప్పగించాలని బీజేపీ తీసుకున్న నిర్ణయం, 'వ్యూహాత్మక' ముందడుగుగా పరిశీలకులు పేర్కొంటున్నారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల నాటికకి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వస్తున్నందున, బీజేపే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుందని అంటున్నారు. అలాగే, దక్షణాది రాష్ట్రాలలో పార్టీని బలోపేతం చేసేందుకు, దక్షణాది మహిళకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడ ఉభయ తారకంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, ఇంతవరకు, బీజేపీలో ముఖ్య మంత్రులు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, అయిన మహిళలు ఉన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత, లోక్ సభ స్పీకర్, రాష్ట్రాల గవర్నర్లు వంటి రాజ్యాంగ పదవులను అందుకున్న మహిళలు ఉన్నారు.కానీ, పార్టీ జాతీయ అధ్యక్ష పీఠం మాత్రం మహిళా నేతకు ఇంతవరకు దక్కలేదు. అందుకే ఈ సారి తొలిసారిగా, మహిళానేతకు పార్టీ పగ్గాలు అప్పగించే ఆలోచన పార్టీ పెద్దలు ఉన్నారని అంటున్నారు. అదే జరిగితే, నిర్మల సీతరామన్'కు పదవి దక్కితే, అది పార్టీ చరిత్రలోనే కాదు, 'ఫస్ట్' విమెన్ డిఫెన్స్' మినిస్టర్, (ప్రప్రధమ మహిళా రక్షణ మంత్రి ) 'ఫస్ట్' ఫుల్ టైమ్' ఫైనాన్సు మినిస్టర్'తో పాటుగా వరసగా ఎనిమిది సార్లు వార్షిక బడ్జెట్' ప్రవేశ పెట్టిన తొలి' అర్థిక మంత్రిగా రికార్డులు సొంతం చేసుకున్న నిర్మలా సీరామన్' రాజకీయ జీవితంలో మరో మెయిలు రాయిగా నిలిచి పోతుందని అంటున్నారు.

## ఎరువుల కోసం ఆందోళనలు

**నిజామాబాద్, జూలై 7, ( వెలుతురు)**

తెలంగాణలో రైతాంగం అవస్థలు వ్యవసాయ అధికారులకు పట్టడం లేదు. ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వ్యవసాయ అధికారులకు ముందు చూపు కొరవడటంతో అన్నదాతలు అవస్థలు పడున్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి యూరియా కొరత అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతున్నారు. పంట అదును దాటుతున్నా.. సరిపడా యూరియా సరఫరా చేయడంలో విఫలమైన అధికారుల తీరును దుయ్యబడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుల్లపెల్లి లోని రైతులు గంటల తరబడి ఎరువుల కోసం క్యూలైన్ లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా నిలబడే ఓపిక లేక తమ చెప్పులను క్యూలైన్ లో వదిలేసి పక్కకు వెళ్లి కూర్చుంటున్న దుస్థితి కళ్లకు కడుతోంది. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సాగుచేసిన మక్కజొన్న వంటి పంటలకు మందు వేసే సమయం ఆసన్నమైనా యూరియా కొరత పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన రైతాంగంలో వ్యక్తం అవుతోంది. దీంతో రైతాంగం.

యూరియా కోసం సొసైటీల ఎదుట పడిగాపులు కాస్తున్నారు. చెప్పులు లైన్‌లో పెట్టి పొద్దంతా పనులు మానుకుని వేచి ఉంటున్నారు. అయినా వారికి ఒకటి, రెండు సంచులకు మించి యూరియా దొరకడం లేదు. ఆ అరకొర సరఫరా వల్ల ఇసుమంతైనా ప్రయోజనం లేకుండా పోతోందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సహకార శాఖ అధికారుల మాయాజాలానికి తోడు వ్యవసాయశాఖ నిర్లక్ష్యం అన్నదాతలకు శాపంగా మారిందంటున్నారు. ఒకవైపు ఎరువుల కొరతను నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతుంటే, మరోవైపు అసలు కొరతే లేదని యంత్రాంగం చెబుతుండడం విడ్డూరంగా ఉంది.

# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.








# మళ్లీ టీవీ షోల్లో పాల్గొంటున్న స్మృతి ఇరానీ

మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. ట-వీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు- వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు-బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు- పెట్టు-కున్నది. బంగారు ఆభరణంతో పాటు- బ్లాక్ బీమ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్ తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీ-వీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు- ఆమె వెల్లడించారు. టీ-వీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.




# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

## స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.






# కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ – చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com